నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
31 జులై 2026

# మత్తు పదార్థాలు.. అర్హత లేని టీచర్లు

**'శ్రీ రాగ పాఠశాల'**

**అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి!**

**పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్జేడీకి వినతి |**

**నిబంధనలు ఉల్లంఘిస్తే యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవు: పీడీఎస్‌యూ హెచ్చరిక**

**కొత్తగూడెం, జులై30(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మేదరబస్తీలో నడుస్తున్న 'శ్రీ రాగ పాఠశాల'లో తీవ్ర స్థాయిలో నిబంధనల ఉల్లంఘనలు, అక్రమాలు జరుగుతున్నాయని పీడీఎస్‌యూ`పిడిఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. పాఠశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ హనుమకొండలోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) కార్యాలయంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. మూడేళ్లుగా అనుమతులు లేకుండానే నిర్వహణ? ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బి. వీరభద్రం, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాల నిర్వహిస్తున్న ప్రాంగణానికి చట్టబద్ధమైన షిఫ్టింగ్ అనుమతులు ఉన్నాయో లేదో అధికారులు స్పష్టం చేయాలన్నారు. గత మూడేళ్లుగా ఎటువంటి అనుమతులు లేకుండానే పాఠశాలను ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. గతంలో ఆర్జేడీ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయినప్పటికీ, భవన యజమానితో రిజిస్టర్ లీజ్ డీడ్ కూడా లేకుండానే అనుమతుల ప్రక్రియ ఎలా కొనసాగిందో సమగ్రంగా విచారించాలని కోరారు.

**క్రీడా మైదానం లేదు.. మౌలిక వసతులు జీరో!**

పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన క్రీడా మైదానం, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక భద్రత) ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో ఉన్నాయో లేదో అధికారులు నేరుగా తనిఖీ చేయాలన్నారు. అంతేకాక, పాఠశాల గుర్తింపు, యూడైస్ నమోదుకు అనుగుణంగానే ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాన్ని తేల్చాలని విజ్ఞప్తి చేశారు. జీ.ఓ. ఎమఎస్.నెం.1, విద్యాశాఖ (పి.ఎస్.2), తేదీ 01-01-1994లోని రూల్ 22 ప్రకారం, ప్రైవేట్ పాఠశాలను ఒక భవనం నుండి మరొక భవనానికి మార్చాలంటే సమర్థ అధికారుల ముందస్తు లిఖిత పూర్వక అనుమతి తప్పనిసరి అని, అయితే, సంబంధిత పాఠశాల ఎటువంటి ముందస్తు అనుమతి పొందకుండా కొత్త భవనానికి షిఫ్ట్ అయి తరగతులు నిర్వహిస్తుందని తెలిపారు. ఇది రూల్ 22లోని ఏ విధమైన భవన మార్పు (షిఫ్టింగ్) చేయాలన్నా, సంబంధిత అధికారుల నుండి ముందస్తు లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలనే నిబంధనకు స్పష్టమైన విరుద్ధమని, కాబట్టి ఈ ఉల్లంఘనపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**మత్తు పదార్థాల వినియోగం.. అర్హత లేని టీచర్లు!**

పాఠశాలలో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, కొందరు విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయని పీడీఎస్‌యూ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై నిజనిర్ధారణ విచారణ చేపట్టి వాస్తవాలను బయటపెట్టాలన్నారు. అలాగే, బోధనా అర్హతలు లేని ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో రాజీపడే పరిస్థితులను ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించరాదని పీడీఎస్‌యూ నాయకత్వం హెచ్చరించింది. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి స్వతంత్ర క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని, విచారణలో ఉల్లంఘనలు రుజువైతే పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు నీటి విడుదలకు షెడ్యూలు ప్రకటించాలి

## సిపిఐ డిమాండ్

**వైరా జూలై 30 (నినాదం)**

వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదలకు సంబంధించి అధికారులు ఒక స్పష్టమైన షెడ్యూలు ప్రకటించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రాబాబు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం వైరా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎర్రబాబు మాట్లాడుతూ, వైరా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో అడపాదడపా వచ్చిన వర్షాలకు నార్లు పోసుకొని నాట్లు వేయుటకు సిద్ధమయ్యారన్నారు. ఎల్ ని నో ప్రభావం ఈ సంవత్సరం అంతా ఉంటుందని అధికారులు మంత్రులు వివిధ రూపాల్లో ప్రకటనలు ద్వారా తెలియజేశారని,గోదావరి నీళ్లతో వైరా చెరువు నిండటంతో రైతాంగం మొత్తం పంటలు వేయాలా, వద్దా అనే అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పష్టమైన ప్రకటన విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, రైతు సంఘం మండల నాయకులు కొండా రామకృష్ణ, సిపిఐ నాయకులు మూటా కొండ, గారపాటి అశోక్, తగరం గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చక్రేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

బోధన్ ప్రతినిధి, జులై 30:(నినాదం )

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వేసిన కానుకలు లెక్కించగా 1,39,192 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు పటేల్, ఈవో నాయకం రాములు, సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## ప్రాణ, ఆస్తి నష్టం నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు.. వీడియో... కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమీక్ష

**నాగర్ కర్నూల్ జులై 30 (నినాదం)**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల పరిస్థితి, సహాయక చర్యలు, విపత్తు నిర్వహణపై సమీక్షించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. చెరువులు, వాగులు, కాలువలు, రిజర్వాయర్ల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, రహదారులు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా



చూడడంతో పాటు 24 గంటలూ కంట్రోల్ రూమ్‌లు పనిచేయాలని, ప్రజల ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సహాయక బృందాలు, యంత్ర సామగ్రి, పడవలు, రక్షణ పరికరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత్



కేశవ్ పాటిల్ జిల్లాలో వర్షపాత పరిస్థితులు, తీసుకుంటున్న ముందస్తు చర్యలను సీఎస్‌కు వివరించారు. ఈ నెల 1 నుంచి ఇప్పటివరకు జిల్లాలో సాధారణంతో పోలిస్తే 38 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గత రెండు రోజులుగా విస్తృతంగా వర్షాలు కురుస్తుండటంతో జిల్లా యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అమ్రాబాద్ ఏజెన్సీ, వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వైద్య, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి వనరుల శుభ్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై మండల, గ్రామ స్థాయిలో రైతులకు సూచనలు అందిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బోధన్ ప్రతినిధి, జులై 30:(నినాదం )**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బోధన్ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని, వాగులు,వంకలు, చెరువులు, వరద నీరు ప్రవహించే ప్రాంతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించి ప్రజలకు సేవ చేయడంలోముందుండాలని సూచించారు.



# డిప్పులో దూపైన ఓసి టు సింగరేణి గని

## బొగ్గు గనుల్లో భగ్గుమన్న రాజకీయ సంఘర్షణలు


## కనుమరుగు కానున్న మణుగూరు పట్టణం.. ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు





**మణుగూరు జూలై 30 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో నెలకొని ఉన్న సింగరేణి కాలరీస్ బొగ్గు గనులు భవిష్యత్తు కనుమరుగు కానున్నాయని ఆరోపణలు నిజం కానున్నాయా అంటే? నిజమేనని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన మణుగూరు సింగరేణికి ప్రమాదం ముంచుకొస్తుందనే చేదు నిజాన్ని కార్మికులు,స్థానికులకు మింగుడు పడటం లేదు. ఒకప్పుడు లాభాల బాటలో పయనించిన సింగరేణి కాలరీస్ ఇప్పుడు నష్టాలు బాట చరిత్ర పుటాల నుంచి తొలగిపోతుందని, దీనివల్ల మణుగూరు పట్టణం కనుమరుగు కానున్నాయని తీపి గుర్తులు చేదు నిజం కాబోతుందని అంటే? నిజమేనని వాదనలు మణుగూరు పట్టణంలో బలంగా వినిపిస్తున్నాయి. దీంతో పట్టణంలో ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ప్రజలు గుండెలను చేతిలో పట్టుకొని కాలం గడుపుతున్నారు. పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు స్థానికులు ఆందోళనకి గురవుతున్నారు. కొత్త గనుల సింగరేణికి వద్దు ! ప్రైవేటీకరణ







పట్టడం కారణం ఎవరు అనేది స్థానికులకు, సింగరేణి కార్మికులకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. పాత అండర్ మైన్స్ కాల పరిమితి ముగిసింది. ఇక్కడ ఉన్న ఓపెన్ కాస్ట్ గనులు బొగ్గు ఉత్పత్తి మూడు సంవత్సరాల్లో ముగియనున్నదని సింగరేణి యాజమాన్యం బహిరంగగానే ప్రకటించింది. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే కొత్త గనుల విస్తరణ పనుల్లో రాజకీయ సంఘర్షణలు బగ్గుమంటున్నాయి. మణుగూరు ఓసి టు సింగరేణి గని విస్తరణ డిప్పులో మొత్తం దూప్ అయిపోయింది. ఓసి టు డిప్పు పనులను సింగరేణికి కేటాయించాలని సింగరేణిలో అధికారిక యూనియన్ మణుగూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. ఈ మద్దతుకు స్థానికంగా ఉన్న ప్రజలు మిగతా రాజకీయ పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించాయి. సేవ్ మణుగూరు సేవ్ సింగరేణి అంటూ నిరసనలు ప్రకటించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దున్నపోతు మీద వర్షం కురిసినట్టే ఉంది. అంతర్గతంగావారు చేయదలచుకున్న ప్రైవేటీకరణ వైపే ముగ్గు చూపుతున్నారు. దీంతో సింగరేణి గనుల విషయంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల రాజకీయ చదరంగంలో సంఘర్షణలు బగ్గుమంటున్నాయి. దీంతో రానున్న కాలంలో మణుగూరు సింగరేణి కాలరీస్ ముద్దు అంటూ రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారు. నాయకులు కుట్రాలు వారి పరిభాషలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు సవితి తల్లి ప్రేమలను చూపిస్తున్నారు. ఇందులో విలన్ పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మటుకు రెండు పార్టీలపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇందుకు పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలే ఈ పాపానికి కారకులని కాంగ్రెస్ పార్టీ దుమ్మెత్తు పోస్తుంది. రెండున్నర సంవత్సరాలు క్రితం అధికారం చేపట్టి న మాపై ఆరోపణలా అంటూ ఎదురు దాడికి దిగుతుంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులు తీసుకుంటున్న నిర్ణయాలు ఒకదానికి ఒకటి పొంతన లేకుండా చేస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్న తీసుకునే నిర్ణయాలు సమిష్టి నిర్ణయాలే,? అందులో ఎటువంటి తేడాలు ఉండవు. అందుకు నిదర్శనం మణుగూరు ఓసి టు డిప్ గని. దీనిపై బీజేపీ పార్టీ నేతలు కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు ఓసి టు డిప్పును సందర్శించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా, నా సింగరేణి, నా కార్మికులు ఆపద వస్తే ఆదుకుంటాం కష్టమొస్తే ముందుండి నడుస్తాం, క్రమం తప్పితే అణిచివేస్తాం మంటూ ఉత్తర ప్రగల్భాలు పలికి మణుగూరు కార్మికులకు మణుగూరు వాసులకు అందని ద్రాక్ష రసంలా మిగిల్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఓసిసిటు డిప్పును సందర్శించి స్థానికులకు కార్మికులకు ఎటువంటి హామీ ఇవ్వకుండానే ముఖం చాటేసి వచ్చిన దారిని వదిలి దొడ్డిదారిలో వెళ్లడం జరిగింది. ఇకపోతే సింగరేణి యాజమాన్యం బ్రిటిష్ కాలం నాటి ఆంక్షలు, రూల్ ఆఫ్ కోడు, కార్మిక చట్టాలను హక్కులను ఉల్లంఘిస్తూ కార్మికులను ఉక్కుపాదంతో తొక్కి వేస్తూ, కార్మికులపై పని భారం కఠిన ఆంక్షలు మధ్య కార్మికులు నెవ్వరు పోతున్నారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి పెంచడం వేయాన్ని తగ్గించడం తప్ప? కార్మికుల భద్రత విషయంలో నియమాలను గాలికి వదిలేసింది. రాజకీయ పెద్దలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ధిపతులు వారి మాటలు కోటలు దాటిపోతున్నాయి. ఉత్తుత్తి మాటలు గుదిపోట్లు అనే సామెతగా పార్టీ నేతల ప్రసంగాలు స్థానిక ప్రజలను, సింగరేణి కార్మికులను అయోమయానికి గురి చేస్తున్నాయి.

**డిప్పులో దూపైన ఓసి టు డిప్**

ఉన్నవాటి నీ గాలికి వదిలేసి లేని వాటిని వందనాలుఎక్కించి వేదికలపై వల్ల మాలిన ప్రేమ చూపిస్తూ గాలి ప్రసంగాలతో కార్మికులను మభ్యపెడుతున్నారు. ఓసి టు డిప్ గాని దానిభవిష్యత్తును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలగర్భంలో కలిపేశారు. కొత్తగా ఏర్పడే ఓసి టు డిప్ తో 40 సంవత్సరాలు భవిష్యత్తు అంటూ కుడి చేతితో పిలుస్తూ! ఎడమ చేయితో ఆస్వీర దించినట్లు వాళ్ళ వ్యవహార శైలి ఉంది. ఇప్పటికే ఓసి టు డిప్ పనులను జెన్కో సంస్థకు కేటాయించి తాడిచర్ల పేరుతో కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ, రాజకీయ ప్రసంగాలు కోటలు దాటుతున్నాయి. రాబోవు కాలంలో కొత్త బొగ్గు గనులు వేలంపాట ప్రక్రియకు సింగరేణి యాజమాన్యం సిద్ధంగా ఉండాలని స్వయంగా బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించారు. అంటే దీని అర్థం ఓసి టు డిప్ ను వదిలివేయండి, కొత్త గనులపై దృష్టి పెట్టండి అంటూ వేదికపై ఇచ్చిన ప్రసంగాలు దేనికి సంకేతం కార్మిక లోకం, స్థానిక ప్రజలు ఆలోచించండి. పాత గనులను తన్నుకు పోతూ? కొత్త గనులను ఎత్తుకొని పోతున్నారు. కార్మిక చట్టాలు భద్రత అనేవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. సింగరేణి భవిష్యత్తును గాలికి వదిలేసి రాజకీయ కోటలపై పునాదులు నిర్మిస్తున్న పాలకులారా ఆలోచించండి.





# ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య లక్ష్యం

## విదేశీ పర్యటనకు ఆగస్టు 7 వరకు జిల్లా స్థాయిలో నామినేషన్ ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో జూలై 30 (నినాదం)**

తెలంగాణలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంను చేపట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం హైదరాబాదులోని ఎంసిహెచ్ఆర్డి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ ఏడాది ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యావ్యవస్థ అధ్యయనానికి వెళ్లి వచ్చిన బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ జిల్లాల అధికారులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొనగా జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఈవో విజయలక్ష్మి , సెక్టోరియల్ అధికారి మైఖేల్, ఉపాధ్యాయులు అగస్టీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండో విడత విద్యావ్యవస్థ అధ్యయనానికి సింగపూర్, వియత్నాం, చైనా, జపాన్, ఫిన్లాండ్ దేశాలకు మరో బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని సమాజంలో సమూల మార్పులు తీసుకురావడానికి విద్య దోహదపడుతుందన్నట్లు చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాబోయే ఐదేళ్లలో విద్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఒక విజన్ తో ముందుకెళ్లాలన్నారు. విద్య, నైపుణ్య అభివృద్ధితోనే యువత భవిష్యత్తు బంగారు మయం అవుతుందన్నారు. అందుకే ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా పాఠశాలలను ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటరాక్షన్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం – ఫేజ్-II" కింద జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫేజ్-Iలో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 24,2026 వరకు తెలంగాణకు చెందిన ఉపాధ్యాయులతో పాటు తాను కూడా ఫిన్లాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడి ప్రపంచ స్థాయి విద్యా విధానాలు, విద్యార్థి కేంద్రిత బోధన, పాఠశాల నిర్వహణలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు.ఆ అనుభవాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు.అదే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ఫేజ్-IIలో భాగంగా ఫిన్లాండ్,సింగపూర్, జపాన్,వియత్నాం,చైనా దేశాలకు రాష్ట్రవ్యాప్తంగా 190 మంది ఉత్తమ ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులను పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.వీరిలో ప్రిన్సిపల్ /జీహెచ్ఎం కేడర్ నుంచి ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్ /పీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు, ఎస్జీటీ /టీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇద్దరు పురుషులు,నలుగురు మహిళలు ఉండేలా ఎంపిక చేపట్టడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ఒక అధికారి సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారినే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఎంపికకు అర్హులైన అభ్యర్థులు 2026 ఆగస్టు 1 నాటికి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని,కనీసం 10 సంవత్సరాల సేవా అనుభవం ఉండాలని, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలో 100 మందికి తగ్గకుండా విద్యార్థులు ఉండాలని, ఎలాంటి శాఖాపరమైన విచారణలు, చార్జ్‌షీట్లు లేదా క్రిమినల్ కేసులు ఉండకూడదని, విదేశీ పర్యటనకు అనుకూలమైన ఆరోగ్య పరిస్థితి కలిగి ఉండాలని తెలిపారు. ఎంపికలో గత మూడు సంవత్సరాల పనితీరును సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, పాఠశాల నమోదు పెంపు, డ్రాప్‌అవుట్‌ల తగ్గింపు, వినూత్న బోధనా విధానాలు, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, పాఠశాల అభివృద్ధిలో చేసిన సేవలు, కమ్యూనిటీ భాగస్వామ్యం, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్‌గా సేవలు,రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు, పరిశోధన, ఈ-కంటెంట్ రూపకల్పన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అంతర్జాతీయ విద్యా విధానాలపై అవగాహన వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారినే ఎంపిక చేస్తామని తెలిపారు. అభ్యర్థులందరి అర్హతలను పూర్తి పత్రాధారాలతో జిల్లా స్థాయిలో ధృవీకరించి, ఆగస్టు 7, 2026లోపు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, అనంతరం రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ తుది ఎంపిక చేపడుతుందని తెలిపారు. విదేశీ విద్యా అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసి విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ఎంపికయ్యే ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

శుక్రవారం। తెలంగాణ
31 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కారేగాం తాండా గ్రామంలో
# తెలంగాణ జలసిరిపై గ్రామ సభ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం):** మోస్రా మండలం కారేగాం తాండా గ్రామ పంచాయతీలో గురువారం తెలంగాణ జలసిరి కార్యక్రమంపై గ్రామ సభను సర్పంచ్ డా. రమావత్ లాల్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్ బావుల రీచార్జ్, పంట కుంటలు, ఊట కుంటల ఏర్పాటుపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణపై గ్రామస్తులతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిరాజీ, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఎం దేవిసింగ్, ఉపసర్పంచ్ తారా చంద్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఅండ్ టీ కాలనీలో నాలాపై
## స్లాబ్ ను వెంటనే పూర్తి చేయండి
### మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్



**ఎల్బీనగర్, జులై 30,(నినాదం):** అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం గడ్డి అన్నారం అధ్యక్షుల మద్దెల సునీల్ బాబు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గడ్డిఅన్నారం డివిజన్ లోని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులతో కలిసి పిఅండ్ టి కాలనీ మెయిన్ రోడ్డులో ఉన్నటువంటి హాస్పిన్ మటన్ షాప్ సమీపంలోని స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ వద్ద సమస్యను మధుయాష్కీగౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. తప్పి పడిపోయిన సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. సరూర్ నగర్ చెరువుకు అనుసంధానంగా ఉన్న డ్రైయిన్ వద్ద చాంబర్ లో గుర్రపు డెక్క ఇరుక్కుపోయిన పరిస్థితిలో నాలా స్లాబ్ ను తొలగించి, వాటర్ ప్రూఫింగ్ పనులు నిర్వహించిన అనంతరం తిరిగి స్లాబ్ ను అమర్చకుండా వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మధుయాష్కీ గౌడ్ కి వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన మధుయాష్కీగౌడ్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. డిప్యూటీ కమిషనర్, ఈఈ లతో మాట్లాడి వెంటనే నాలాపై కొత్త స్లాబ్ ను వేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలన్నారు. రానున్న తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండుగ అయిన ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వెంటనే ఆ చాంబర్ పై స్లాబ్ పనులు పూర్తి చేసి ప్రజలకు రాకపోకలు చేసేలా ఇబ్బందులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తులసి శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్, కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్, ఆనంద్ కుమార్ గౌడ్, పందిరి నాగ్ గౌడ్, శరత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియను
## వేగవంతం చేయాలి: బల్మూర్ వెంకట్



**కోదాడ, జూలై 30 (నినాదం):** కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై బీఎల్ఏ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి అర్హ ఓటరికి న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు నమోదు, సవరణలు, అభ్యంతరాల పరిశీలనలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్లు, ఈఆర్వోలు, మండల, బ్లాక్ అధ్యక్షులు, బీఎల్ఏ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రశతిఒక్కరు ఇంటింటికి ఇంకుడు గుంతలు
## నిర్మించుకోవాలి: ఎంపీడీవో జలంధర్ రెడ్డి



**వలిగొండ, జూలై 30 (నినాదం):** ప్రతి ఒక్కరూ ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని స్థానిక ఎంపీడీవో జలందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగారం గ్రామంలో రెండు ఇంకుడు గుంతలకు నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడుతూ పారిశుధ్యాన్ని పరిరక్షించడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామానికి రెండు చొప్పున ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న మొక్కలు నాటడం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలీం పాషా, పంచాయతీ కార్యదర్శి అశ్విని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం గృహాల కాలనీల్లో
# మౌలిక వసతులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి







**వనపర్తి (ప్రతినిధి), జులై 30 (నినాదం):** డబుల్ బెడ్ రూమ్ గృహాల కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి, సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. గురువారం వనపర్తి జిల్లామదనాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ గృహాల కాలనీని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఒకొక్కటిగా విని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిశీలించి పరిష్కారానికిఅవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హౌసింగ్ పీడీ విటోభా, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు
# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి డి. సునంద




**గద్వాల (ప్రతినిధి) జులై 30 (నినాదం):** ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మహిళలు, శిశువులు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ పూలికల్ పాఠశాలలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి డి. సునంద మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పని పేర్కొన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, తప్పుడు ఉద్యోగాలు, వివాహాలు, విద్య పేరుతో ఇచ్చే తప్పుడు హామీలను ఆసరాగా చేసుకుని మహిళలు, బాలికలు, చిన్నారులను అక్రమ రవాణాకు గురిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మరాదని, ఉద్యోగం, విద్య లేదా ఇతర అవకాశాల పేరుతో ఎక్కడికైనా వెళ్లే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే పోలీస్ శాఖ, మహిళలు మరియు శిశు సంక్షేమ శాఖ లేదా చైల్డ్ హెల్ప్ లైన్--1098కు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోక్సో (పోక్సో) చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, మిషన్ వాత్సల్య, సఖి వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ హెల్ప్ లైన్--1098, అలాగే మహిళలు మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న రక్షణ, సంరక్షణ, పునరావాస సేవల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. సురక్షితమైన జీవనం కోసం స్వీయ రక్షణ, అప్రమత్తత, విద్య యొక్క ప్రాముఖ్యత, అలాగే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద సంఘటనలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమాజంలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నరసింహ, డీహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ శ్రీమతి సరోజ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి అరుణ, చైల్డ్ లైన్ సూపర్వైజర్ నవీన్ కుమార్, కేస్ వర్కర్ కళావతి, కృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉష రాణి, సర్పంచ్ మాణిక్యమ్మ, సెక్రటరీ విష్ణు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నమోదుకు 3 రోజులే గడువు..
# నాయకులు, శ్రేణులు బాధ్యతతో పని చేయాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ వెంకట్



**మిర్యాలగూడ, జూలై 30 (నినాదం ):** ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియకు నిర్దేశించిన గడువు ఆగస్టు 3తో ముగియనున్న నేపథ్యంలో మిగిలిన మూడు రోజులు నాయకులు శ్రేణులు, బాధ్యతగా పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ కోరారు. మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )ఆధ్వర్యంలో ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)నమోదు కార్యక్రమంపై కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ)లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నల్గొండ పార్లమెంట్ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి బల్మూరి వెంకట్, కె.శ్రీనివాస్,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మిర్యాలగూడ నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి షబ్బీర్ అలీ డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఎలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై అత్యధిక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్న ఏకైక ఎమ్మెల్యే మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ నని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ, నాయకులకు దిశానిర్దేశం కీలకంగా నిలుస్తోందని అభినందించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి నివసిస్తున్న ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియలో 86 శాతం నమోదు పూర్తి చేసి జిల్లాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నామన్నారు. మిగిలిన అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, గడువు ముగిసేలోపు వంద శాతం ప్రక్రియ పూర్తి చేసే దిశగా అందరూసమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, జిల్లా నాయకులు పగిడి రామలింగ యాదవ్, చిలుకూరి బాలు గుడిపాటి నవీన్, కాంగ్రెస్ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్,కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఇంచార్జులు, బిఎల్ఎలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు ప్రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసే వరకు పోరాటం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు



**వనపర్తి ప్రతినిధి, జులై 30 (నినాదం)** ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసే వరకు బిజెపి పోరాటం చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, యువమోర్చా జిల్లా కోఆర్డినేటర్ అరవింద్ అన్నారు. రాష్ట్ర బిజెపి పిలుపుమేరకు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో యువమోర్చా జిల్లా కోఆర్డినేటర్ అరవింద్ నేతృత్వంలో ఫీజుల బకాయి, బిజెపి లడాయి కార్యక్రమాన్ని స్కాలర్స్ కళాశాల, విజ్ఞాన్ కళాశాల, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఫీజుల బకాయి.. బిజెపి లడాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరేళ్లుగా రాష్ట్రంలోని 40 లక్షల మంది విద్యార్థులకు ఫీజురియంబర్స్మెంట్ నిధులు రూ. 15 వేల కోట్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. ఈ డిమాండ్ తో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో విద్యార్థుల చేతరియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విద్యార్థిని విద్యార్థుల చేత కార్డు రూపంలో వారి పూర్తి వివరాలు, వారితో సంతకం చేసిన కార్డులన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించే విధంగా సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమానికి మద్దతుగా యువమోర్చా కాల్ సెంటర్ 8239523455 ఫోన్ నెంబర్ కి మిస్డ్ కాల్ ద్వారా మద్దతు తెలియజేసేందుకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సంతకాల సేకరణ, అవగాహన కార్యక్రమం అనంతరం ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ అంజి యాదవ్, యువమోర్చా నాయకులు కాత్రావత్ వెంకటేష్ నాయక్, చిలుక నవీన్ సాగర్, చింతకాయల శివ, చంద్రశేఖర్, బిజెపి పట్టణ కార్యదర్శి చినరాయుడు, జానీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నేడు మండలపరిషత్‌లో సమీక్షా సమావేశం

**కాటారం, జూలై 30(నినాదం ):** మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాబు ఓ ప్రకటనలో తెలిపారు.
మండల ప్రత్యేకఅధి, కారి అధ్యక్షతన జరిగే ఈ సమాఎ ఔశంలో గ్రామ పంచాయతీ అభివృ ద్ధికార్యక్రమాల సమీక్ష చేపట్టనున్నారు.
ఈ సందర్భంగా మండ లంలో నిప్రజాప్రతినిధులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగాసమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## వర్షానికి బురదమయమైన రహదారి..
## తలపునూరు గ్రామస్థుల అవస్థలు



**రేవల్లి, జూలై 30 (నినాదం) :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోనితలపునూరు గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీప రహదారి ఇటీవల కురిసినవర్షాలకు పూర్తిగా బురదమయంగా మారింది. రహదారిపై పెద్దఎత్తున బురద, నీరునిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదంలో ప్రయాణించాల్సివస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ గ్రామస్థులు, విద్యార్థులు, వృద్ధులు రాకపోకలుసాగిస్తుండగా, వర్షం కురిసిన ప్రతిసారీ పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ఈ మార్గంలో ప్రయాణించడం కష్టంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి, వర్షపు నీరు నిల్వ కాకుండా తగిన డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆస్తి వివాదం..
## నిలిచిపోయిన అంత్యక్రియలు



**కోదాడ, జులై 30( నినాదం):** అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామంలో ఆస్తి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి చెందిన బుడిగ భద్రయ్య గురువారం సాయంత్రం మృతి చెందగా, ఆయన మృతదేహానికి ఇప్పటివరకు అంత్యక్రియలు జరగలేదు. 45 కుంటల భూమిని చిన్న కుమారుడి పేరునే రిజిస్ట్రేషన్ చేశారని, తమకు వాటా ఇవ్వలేదని ఆరోపిస్తూ మిగిలిన ఇద్దరు కుమారుల కుటుంబ సభ్యులు మృతదేహం వద్ద ఆందోళనకు దిగారు. ఆస్తిని సమానంగా పంచాలని డిమాండ్ చేస్తూ అంత్యక్రియలను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపారు. పలుమార్లు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారసులు తమ ఆందోళనను విరమించకపోవడంతో అంత్యక్రియలు నిలిచిపోయాయి. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## చనుపల్లిలో వన మహోత్సవం



**కోదాడ,జూలై 30(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా గురువారం అనంతగిరి మండలంలోని చనుపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అబ్కారి ఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ నల్లా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమాదేవి, ఉపసర్పంచ్ దాసి నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు యెలేటి వెంకటేశ్వర్లు రెడ్డి, మద్ది ధన్వంత్‌రెడ్డి, కానిస్టేబుళ్లు ప్రసన్న, భవాని, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడి మాతృమూర్తికి
## మాజీ మంత్రి సంతాపం



**గోపాల్ పేట, జూలై 30 (నినాదం)** గోపాల్‌పేట మండలం చెన్నూరుగ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంబాబు మాతృమూర్తి బొజ్జమ్మమృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. బొజ్జమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈవిషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలనినిరంజన్ రెడ్డి భగవంతుడిని ప్రార్థించారు. మాజీ మంత్రి వెంట వాకిటిశ్రీధర్, మండల నాయకులు తిరుపతయ్య యాదవ్, బాలరాజు, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, శేషిరెడ్డి, గ్రామ సర్పంచ్ సురేష్ నాయక్, నారాయణ రావు,నాగరాజు, మొగులాలు, పురుషోత్తం రెడ్డి, నరేష్, చిట్యాల రాము, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఉన్నారు

## గోదావరి ఉగ్రరూపం



**మహదేవపూర్ జులై 30, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పలిమెల మండలాలలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద వరద నీరు భారీగా చేరుతుండటంతో బ్యారేజ్ నీటితో కళకళలాడుతుంది. మేడిగడ్డ బ్యారేజ్ కి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 6 గంటల వరకు 2 లక్షల12 వేల 170 క్యూసెక్కుల నీరు వస్తుండగా అదే స్థాయిలో 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 31 జులై 2026


# వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**తాహసిల్దార్లు మండలాల్లో అందుబాటులో ఉండాలి**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**




**వనపర్తి ప్రతినిధి, జులై 30 (నినాదం) :** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల పరిస్థితులపై గురువారం హైదరాబాద్ నుంచి సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు తమ తమ కేంద్ర కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, కంట్రోల్ రూమ్‌లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాల వారీగా కురిసిన వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, చేపట్టిన సహాయక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాల్లోకి పశువుల కాపరులు, మత్స్యకారులు, ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేస్తుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తహసీల్దార్లు తమ తమ మండలాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తిన వెంటనే సహాయక చర్యలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పడకల్ గ్రామ సమస్యలుఎమ్మెల్యే దృష్టికి

**మండల సమీక్ష సమావేశంలో వివరించిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**



**కల్వకుర్తి జులై 30 (నినాదం) :** తలకొండపల్లి, మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి పడకల్ గ్రామంలోని పలు ప్రజా సమస్యలను గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అత్యవసరమైన పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. తలకొండపల్లి--రవిచెడ్ బీటీ రహదారి నిర్మాణం, పెద్దూర్ తండా నుంచి పడకల్ వరకు బీటీ రహదారి ఏర్పాటు, గ్రామంలోని పాత ఐరన్ విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం, లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామానికి వెటర్నరీ వైద్యులను నియమించడం, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో పడకల్ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో సులోచన, అన్ని గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

# జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**అప్రమత్తమైన కోరుట్ల**

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర**





**కోరుట్ల, జూలై 30 ( నినాదం ):** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కోరుట్ల పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలులతో జనజీవనం అతలాకుతలమై పలు వార్డుల్లో జలమయమై లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల కమిషనర్ రాఘవేంద్ర ప్రజల అప్రమత్తం చేశారు. గురువారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కమిషనర్ రాఘవేంద్రతో కలిసి పలు వార్డులను సందర్శించి ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలోని ఇండ్లలో నివసించకూడదని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా ప్రజాప్రతినిధులకు సమాచారాన్ని అందించాలని సూచించారు. అవసరమైతే తప్ప ఇండ్లనుంచి బయటకు వెళ్లకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కమిషనర్ రాఘవేంద్ర, 10వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ హుమేరా కౌసర్ వాసిదు, 21వ వార్డు కౌన్సిలర్ షహనాజ్ సుల్తాన రిజ్వాన్, 4వ వార్డు తెడ్డు శ్రీజ విజయ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, నాయకులు రంగు సత్యనారాయణ, చిట్టి మిల్లి రంజిత్ కుమార్, ప్రశాంత్, తాళ్లపల్లి మనోజ్, కోరుట్ల మున్సిపల్ యంత్రాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచవటి కాలనీలో బిల్డర్ నిర్వాకం

**ప్రమాదకరంగా పుట్టింగ్ గుంతలు.. పక్క ఇళ్లపై కూలిన చెట్టు, ప్రహరీ గోడ!**

**తెగిపడిన విద్యుత్ వైర్లు.. తప్పిన పెను ప్రమాదం**

**డిసిపి, ఏసిపిలకు కాలనీవాసుల ఫిర్యాదు**

**జెసిబితో గుంతలను మూసివేయించిన అధికారులు**





**రాజేంద్రనగర్, జూలై 30(నినాదం):** నార్సింగి సర్కిల్ పంచవటి కాలనీలో బిల్డర్ రామారావు చేసిన నిర్వాకం తీవ్ర కలకలం రేపింది. ఎలాంటి సెట్‌బ్యాక్ (ఖాళీ స్థలం) వదలకుండా, నిబంధనలకు విరుద్ధంగా పుట్టింగ్స్ కోసం భారీ గుంతలు తీయడంతో కాలనీలో తీవ్ర ప్రమాదం చోటుచేసు కుంది. గురువారం గుంతలు తవ్వుతున్న సమయంలో పక్కనే ఉన్న ఒక పెద్ద చెట్టు ఒక్కసారిగా ఎదురుగా ఉన్న ఇంటి పై కూలిపోగా, మరో ఇంటి ప్రహరీ గోడ పూర్తిగా నేలమట్టమైంది. ఈ ఘటనలో విద్యుత్ వైర్లు తెగిపడటంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ ఎవరైనా ఉంటే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు, కనీస రక్షణ చర్యలు లేకుండా నిర్మాణ పనులు చేపడుతూ తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న బిల్డర్ రామారావుపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పంచవటి కాలనీవాసులు డిసి, ఏసిపిలకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఏసిపి ప్రసీద , టిపిఓ రమేష్ రక్షణ చర్యలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదకరంగా తవ్విన గుంతలను జెసిబి సాయంతో మూసివేయించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, నిబంధనలు అతిక్రమించిన బిల్డర్‌పై టౌన్ ప్లానింగ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, జులై 30 (నినాదం):** ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. భూసేకరణ పురోగతి, అవాంతరాలపై సమీక్షించడానికి గురువారం ఇరిగేషన్ ఇంజనీర్లు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ అధికారితో కలెక్టర్ తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. గణప సముద్రం, జంగమాయపల్లి, బుద్దారం, దావాజిపల్లి ఇరిగేషన్ కెనాల్ భూసేకరణ పనులపై ఇంజనీరింగ్ అధికారులు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణలో అవాంతరాలు ఏమున్నాయని అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ చేయాల్సిన ప్రాంతాన్ని సర్వే చేసి సాధ్యమైనంత వరకు త్వరగా అవార్డు పాస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంగినేనిపల్లి, దావాజిపల్లి రైతులతో మాట్లాడి ఒప్పించాలని సూచించారు. జిల్లాలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూసేకరణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని కోరారు. ఇరిగేషన్ ఎస్. ఈ చంద్రశేఖర్, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ ఎన్. తిరుపతయ్య, సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీ, ఇరిగేషన్ డి.ఈ, ఎ.ఈ లు తదితరులు పాల్గొన్నారు

# నలుగురు ముఖ్యమంత్రుల సహకారంతో సంగారెడ్డి రాజీవ్ పార్క్ అభివృద్ధి

**ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంజూరు చేస్తే, సీఎం రోశయ్య శంకుస్థాపన చేశారు**

**కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంబించారు**

**తిరిగి మరలా సుందరీకరణ తర్వాత త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు : జగ్గారెడ్డి**



**సంగారెడ్డి బ్యూరో , జూలై 30 ( నినాదం ):** సంగారెడ్డి రాజీవ్ పార్క్ ఏర్పాటు, అభివృద్ధి లో నలుగురు ముఖ్యమంత్రుల సహకారం ఉందని జగ్గారెడ్డి అన్నారు. గురువారం ఆయన రాజీవ్ పార్క్‌ను సందర్శించి, పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్ మొత్తం కలియ తిరుగుతూ జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను స్వయంగా పరిశీలించారు. ఫౌంటెన్ పునరుద్దన పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి రాజీవ్ పార్క్ కు అనుమతులు మంజూరు చేశారన్నారు. అనంతరం సీఎం రోశయ్య శంకుస్థాపన చేయగా, సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలం లో రాజీవ్ పార్క్ పూర్తిగా చెడిపోయి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంద ని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టీకే శ్రీదేవి సహకారం తో మరో రూ. 3 కోట్ల నిధుల తో రాజీవ్ పార్క్‌ను మొదటి దశగా అభివృద్ధి చేశామని, మరో రూ. 6 కోట్ల రూపాయల నిధుల తో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాజీవ్ పార్క్ ను తిరిగి ప్రారంభిస్తమని వివరించారు. ఈ కార్యక్రమంలో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిశన్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, శ్రీహరి, కౌన్సిలర్ లు మహేష్, నవాజ్ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా డీఏపీ ఎరువుల దందా

**ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు అమ్మకం**

**ఎరువుల దుకాణం వైపు చూడని వ్యవసాయ శాఖ యంత్రాంగం**

**నష్టపోతున్న సామాన్య రైతులు**




**మోతె, జూలై 30 (నినాదం):** వానాకాలం పంటల సీజన్ ను ఆసరాగా చేసుకుని డిఏపి ఎరువుల దందా యదేచ్ఛగా సాగుతూ రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది మార్కెట్లో డిఏపి ధర అధికారికంగా 1350 రూపాయలు ఉండగా కృత్రిమ కొరత సృష్టించి 1700 నుండి 1800 రూపాయల వరకు ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను ఎరువుల దుకాణం షాపు యజమాను దోచుకుంటున్నారు ఇదిలా ఉంటే మండల కేంద్రంలోని శ్రీ వెంకటసాయి ఏజెన్సీ షాపు యజమాని డిఏపి కొన్న రైతులకు బిల్లు ఇవ్వాల్సి ఉండగా అందులో కొన్న ఎరువుల ధరలను అ రాసి కనీసం ఎన్ని బస్తాలు రేటు ఎంత బ్యాచ్ నెంబర్ ఎంత అనే వివరాలు పూర్తిగా రాయాల్సిన అవసరం ఉంది కానీ బిల్లు ఇచ్చాము అంటే ఇచ్చాము ఖాళీగా దర్శమిస్తున్నాయి ఈ డిఏపి ఎరువులు కల్తీ ఎరువు అనుకోవాలా మంచిదనీ అని అనుకోవాలా ఈ దందా అంత మండల కేంద్రంతో పాటు అన్నారుగూడెం చేను చాలక దుకాణం పరిస్థితి కూడా రోజు రోజుకు దయనీయంగా మారుతుందని ఆ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు యూరియా ఆన్ లైన్ ప్రక్రియ వచ్చిన ఈ ఎరువుల దుకాణం దారుల ఆగడాలు ఆగడంలేదు అందుకుంటే కొంతమేర స్టాక్ ఆన్లైన్ లో పెట్టీ మిగతావి బ్లాక్ లో 500 రూపాయలకు డిఏపి కూడా అధిక ధరలులకు అమ్ముకుంటున్నారని ఆరోపిస్తున్నారు ఈ వ్యవహారం అంత వెలుగులోకి వచ్చిన సంగతి వ్యవసాయ శాఖ అధికారులకు తతంగం సమాచారం అందించిన నెల వారి మామూలు సకాలంలో అందుతుండడంతో మత్తు నుంచి నిద్రమొబ్బు విడలేదని సామాన్య రైతులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు కనీసం షేపుల లో వ్యవసాయ శాఖ అధికారులుగ్రా మిషన్ లో ఎంటర్ చెయ్యకుండా కనీసం అమ్ముతున్న సరుకు కు గ్రాజ ఇన్వాయిస్ ఉన్నాయా అని చూసినా రోజులు కరువయ్యాయి మండలంలో ఏ ఒక్క దుకాణం షాపు పై చర్యలు తీసుకోవడం గానీ కనీసం షాపు పైపు చూసినా పాపానికి పోలేదు అసలు వ్యవసాయ శాఖ అధికారాలు ఉన్నారా అనే అనుమానం వ్యక్తం అవుతున్నాయి ఎప్పటికైన అధిక ధరలకు డి ఏ పి విక్రయిస్తున్న పైన పేర్కొన్న షాపుల పై చర్యలు తీసుకోవాలని సామాన్య రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతిఒక్కరు ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**ఎంపీడీవో జలంధర్ రెడ్డి**



**వలిగొండ, జూలై 30 (నినాదం):** ప్రతి ఒక్కరూ ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని స్థానిక ఎంపీడీవో జలందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగారం గ్రామంలో రెండు ఇంకుడు గుంతలకు నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడుతూ పారిశుధ్యాన్ని పరిరక్షించడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామానికి రెండు చొప్పున ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న మొక్కలు నాటడం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలీం పాషా, పంచాయతీ కార్యదర్శి అశ్విని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల ఉత్కంఠకు తెర.. అనంతగిరికి నూతన ఎస్ఐ





**కోదాడ, జూలై 30 (నినాదం):** అనంతగిరి మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా ఏడుకొండలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో సుమారు మూడు నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. మే 11న అప్పటి ఎస్ఐ నవీన్ కుమార్ మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో అప్పటి నుంచి పూర్తిస్థాయి ఎస్ఐ లేకపోవడంతో స్టేషన్ పరిపాలన తాత్కాలిక ఏర్పాట్లతో కొనసాగింది. ప్రజలు పోలీసు సేవల కోసం కొంత ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఏడుకొండలకు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తానని, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కట్టుబడి పనిచేస్తానన్నారు. మండల ప్రజలు సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని కోరారు. కొత్త ఎస్ఐ రాకతో మండలంలో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు



**కోదాడ,జూలై 30(నినాదం):** అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఏడుకొండలు ను గురువారం అనంతగిరి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భూక్యా నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నాయకులు అజ్మీర బాలకృష్ణ పాల్గొన్నారు.

## నిండు కుండల చెరువు : హారతి ఇచ్చిన ఎమ్మెల్యే



**మల్యాల, జులై 30( నినాదం):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మల్యాల గ్రామంలోని మల్యాల చెరువు నిండుకుండలా గా మారింది. గురువారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక సర్పంచ్, కార్యకర్తలతో కలిసి చెరువు మత్తడి వద్ద గంగమ్మకు హారతి ఇచ్చి పూలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బొట్ల జయ -ప్రసాద్, ఉప సర్పంచ్ కటకం వినయ్, పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మిట్ట్రీ శ్రీనివాస్, దారం ఆది రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, నేరెళ్ల సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఒక్కసారే బియ్యం..మూడు నెలల భరోసా..!

**రేషన్ క్యూలకు చెక్**

**రేపటి నుంచి బియ్యం పంపిణీ**



**మంచిర్యాల, జూలై 30(నినాదం):** లబ్ధిదారులకు ప్రభుత్వం భారీ ఊరట.. నెలనెలా రేషన్ దుకాణాలకు వెళ్లే అవసరం లేదు.. పంపిణీకి అధికారుల ఏర్పాట్లు రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి నెలా అందించే బియ్యాన్ని ఈసారి మూడు నెలల కోటాను ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసంలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించి ంది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది తెల్ల రేషన్ కార్డుదారులు లబ్ధి పొందనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటివరకు ప్రతి నెలా రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం తీసుకోవాల్సి వచ్చేది. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, కూలీ పనులకు వెళ్లే కార్మికులు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఒకోసారి పని మానుకుని రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడేవి. ఇప్పుడు మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి అందించడంతో అలాంటి సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయి. ప్రభుత్వ నిర్ణయం అమలుకు అధికారులు ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. జిల్లాల వారీగా బియ్యం నిల్వలను సిద్ధం చేయడంతో పాటు రేషన్ దుకాణాలకు అవసరమైన మేరకు సరుకును తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా కొరత లేకుండా పంపిణీ జరిగేలా పౌర సరఫరాల శాఖ ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రతి రేషన్ దుకాణంలో ముందస్తుగా నిల్వలు ఉంచి, లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. పంపిణీ సమయంలో ఈ-పోస్ యంత్రాల ద్వారా బయోమెట్రిక్ ధ్రువీకరణ అనంతరం బియ్యాన్ని అందజేయనున్నారు. రేషన్ కార్డులో నమోదైన సభ్యుల సంఖ్యకు అనుగుణంగా మూడు నెలలకు సంబంధించిన కోటాను ఒకేసారి ఇవ్వనున్నారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా జిల్లా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నారు. అవసరమైతే ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. మూడు నెలల బియ్యం ఒకేసారి అందించడం వల్ల ప్రభుత్వానికి కూడా రవాణా, పంపిణీ నిర్వహణలో కొంత మేర సౌలభ్యం కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. నెలనెలా భారీగా సిబ్బందిని వినియోగించాల్సిన అవసరం తగ్గుతుందని, పరిపాలనా వ్యయం కూడా తగ్గే అవకాశముందని అంటున్నారు. మరోవైపు రేషన్ దుకాణాల వద్ద నెలనెలా కనిపించే రద్దీ కూడా తగ్గి, పంపిణీ ప్రక్రియ మరింత సులభంగా సాగే అవకాశం ఉంది. అయితే ఒకేసారి మూడు నెలల బియ్యం అందించనున్న నేపథ్యంలో లబ్ధిదారులు నిల్వ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. బియ్యాన్ని తేమ తగలకుండా, పురుగులు పట్టకుండా పరిశుభ్రమైన డబ్బాలు లేదా సంచుల్లో భద్రపరచాలని సూచించారు. నిల్వ చేసే ప్రదేశం పొడిగా ఉండేలా చూసుకోవాలని, ఆహార ధాన్యాల నాణ్యతను కాపాడేలా చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ఈ నిర్ణయంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తరచూ రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకపోవడం వల్ల సమయం, ప్రయాణ ఖర్చు ఆదా అవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా కూలీ పనులకు వెళ్లే కార్మికులు, వృద్ధులు, దివ్యాంగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఒకేసారి బియ్యం అందించడం వల్ల కుటుంబ అవసరాలను ముందుగానే ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు ఇబ్బందులు తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ప్రతి అర్హ కుటుంబానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా బియ్యం అందేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంటున్నారు. జిల్లాల వారీగా పంపిణీ తేదీలను త్వరలో ప్రకటించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం రేషన్ దుకాణాల ద్వారా మూడు నెలల బియ్యాన్ని లబ్ధిదారులకు అందజేయనున్నట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో కీలకంగా మారుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారులకు సౌకర్యం కల్పించడంతో పాటు పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, వేగం పెరుగుతాయని భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఈ నిర్ణయం పట్ల సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

**గతంలో మాదిరిగా...**

గత మాసంలో ఏప్రిల్, మే, జూన్ నేల రేషన్ బియ్యం ఏప్రిల్ నెలలోనే మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేశారు. అదే తరహాలో మళ్లీ ఆగస్టులో మూడు నెలల బియ్యం పంపిణీ ప్రారంభించనున్నారు. ఈ కేవైసీ పూర్తిచేసుకొని ఈనెల 31లోపు వారు తప్పకుండా చేసుకోవాలని అధికారులు వెల్లడించారు.

# భారీ వర్షాల బీభత్సం

**రైస్‌మిల్లు పై ప్రకృతి పంజా**

**లక్ష్మీ భవాని రైస్‌మిల్ రేకుల షెడ్లు నేలమట్టం..**

**రూ.20 లక్షలకుపైగా నష్టం**

**తడిసిముద్దైన ధాన్యం, బియ్యం**

**ప్రభుత్వ సాయానికి యజమాని వేడుకోలు**



**సుల్తానాబాద్, జూలై 30 (నినాదం):** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలులు సుల్తానా బాద్ మండలంలోని సుగ్లాంపల్లి శివారులో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. బుధవారం ఉదయం సు గ్లాంపల్లి శివారులో ఉన్న లక్ష్మీ భవాని రైస్‌మిల్ రేకుల షెడ్లు ఒక్కసారిగా కుప్ప కూలడంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘటనతో రైస్‌మిల్ ప్రాంగ ణంలో నిల్వ ఉంచిన ధాన్యం, బియ్యం, బా ర్దానా పూర్తిగావర్షపునీటిలోతడిసిముద్దయ్యాయి. ఈ ప్రమాదంలో రేకుల షెడ్లు పూర్తిగా ధ్వంసం కా వడంతో పాటు యంత్రసామగ్రికి కూడానష్టం వా టిల్లినట్లు రైస్‌మిల్ యజమాని తెలిపారు. ప్రాథ మిక అంచనా ప్రకారం దాదాపు రూ. 20 లక్షలకు పైగా నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. భారీ ఈదురు గాలులకు రేకుల షెడ్లు తట్టుకోలేక కూలిపోవడం తో మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యం, బియ్యం విని యోగానికి పనికిరాని పరిస్థితి ఏర్పడిందని ఆవేద న వ్యక్తం చేశారు. వర్షాలు, గాలులతో రైస్‌మిల్లు లకు తీవ్ర నష్టంవాటిల్లుతోందని, ఇటు వంటి పరిస్థి తుల్లో మిల్లుయజమానులు ఆర్థికంగాతీవ్ర ఇబ్బం దులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీ లించి నష్టం అంచనా వేయడంతో పాటు బాధిత రైస్‌మిల్లుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని లక్ష్మీ భవాని రైస్‌మిల్ యజమాని ప్రభుత్వాన్ని కో రారు.

# కడెం ప్రాజెక్టును సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించిన ఎస్పీ





**నిర్మల్ ప్రతినిధి, ఖానాపూర్: జూలై 30 ( నినాదం):** జిల్లాలో మొన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గురువారం కడెం ప్రాజెక్టును సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్టు నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ప్రజల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే రెండు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే కడెం ప్రాజెక్టు, ఇతర వాగులు, వంకలు, చెరువులు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లరాదని, సెల్ఫీలు లేదా వీడియోలు తీసేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. గొర్రెలు, పశువుల కాపరులు, మత్స్యకారులు నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలను దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పాత ఇళ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆపత్కాల పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్, డీఆర్‌డీఓ పీడీ విజయలక్ష్మి, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, కడెం మండల తహసీల్దార్, ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈ, కడెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ సత్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ (ఎస్ఐఆర్) పై పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశం

**బిఎల్ఎ పరిశీలకులతో సమీక్ష సమావేశం**

**నిర్వహించిన ఆరేపల్లి మోహన్, తహర్ బిన్ హమ్దాన్**




**నిర్మల్ ప్రతినిధి, జూలై 30 ( నినాదం):** నిర్మల్ జిల్లాలో SIR ప్రక్రియ 100% పూర్తి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ దీూా లకు అదిలాబాద్ పార్లమెంటరీ SIR ఇన్చార్జి ఆరేపల్లి మోహన్ అభినందనలు తెలియజేశారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో మారుతి ఇన్ హోటల్లో SIR ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంటరీ SIR ఇన్చార్జి ఆరేపల్లి మోహన్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందన్, నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీహరి రావు తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరేపల్లి మోహన్, తహర్ బిన్ హందాన్ మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు 100% SIR ప్రక్రియ పూర్తయిందని, దీనికి గాను అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ దీూా లను అభినందించారు. ఈ ప్రక్రియలో ఏమైనా తప్పులు దొర్లి ఉంటే మరో రెండు రోజుల సమయం ఉందని, జరిగిన తప్పులను సవరించుకుందామని అన్నారు. ఆగస్టు 12 13 తేదీలలో డ్రాఫ్ట్ డిక్లరేషన్ ఉంటుందని, దానిలో సరి చేసుకోవాలని, తొలగిపోయిన ఓట్లను తిరిగి నమోదు చేసుకునే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్ సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి అబ్దుల్ హాది, వివిధ మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ బిఎల్ఎ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**నిర్మల్ ప్రతినిధి, జూలై 30 (నినాదం):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలపై సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలు వరదలపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా వారి వారి కేంద్ర కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పని చేయాలని అన్నారు. జిల్లాల వారిగా కురిసిన వర్షాలు, డ్యాం లలో చేరిన నీరు, దెబ్బతిన్న, రోడ్లు వంతెనలు, చేపట్టిన సహాయ చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే తక్షణమే స్పందించాలని వివరించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు టామ్ టామ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, వైద్యారోగ్య శాఖా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాలలోనికి పశుకాపరులు, మత్స్యకారులు, ఇతరులు ఎవరు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, భారీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని వివరించారు. పోలీసు శాఖ తరపున అవసరమైన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, సిపివో గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అతి వేగంతో అదుపుతప్పిన కారు

**ముగ్గురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం**

**చెట్టును ఢీ కొట్టి, నుజ్జు నుజ్జు అయిన కారు**



**ధర్మారం జులై 30 (నినాదం) :** ఈరోజు మధ్యాహ్నం ఎర్రగుంటపల్లి శివారులో అతివేగంతో వెళ్లిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని, యువకుల కు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో గల వడ్డెర కాలనీకి చెందిన ముగ్గురు ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి కారు చెట్టు ను ఢీకొనగా కారు నుజ్జు నుజ్జు ఐ ప్రాణాపాయ స్థితి నుండి ముగ్గురు బయటపడ్డారని అందులో సంతు అనే యువకునికి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన వైద్య చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించి, మిగతా ఇద్దరిని ధర్మారం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## నంది పంపులను పరిశీలించిన ఎంపీడీవో



**ధర్మారం జూలై 30 (నినాదం) :** గత రెండు రోజుల నుండి ఎదరపు లేని వర్షం కురుస్తున్న నేపథ్యంలో మండల అభివృద్ధి అధికారి వేముల సుమలత ఈరోజు నంది మేడారం లోని నంది పంపులను పరిశీలిం చారు గోదావరి నీటిని ఎత్తిపోసే నంది పంపుల పనితీరు నీటి ఎత్తిపోతల ప్రక్రియను పరిశీలిం చారు నీటి ప్రవాహం పరిస్థితిలను గమనించి వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను అప్రమాత్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర పాల్, కార్యదర్శి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటికి చెక్... ఇందిరమ్మ కాలనీకి ఊరట..!

**జేసీబీతో అత్యవసర కాలువ తవ్వించి నీటిని మళ్లించిన టీటీఎస్ సర్పంచ్ అంబోతు రవికుమార్ నాయక్**

**ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలతో వేగవంతమైన సహాయక చర్యలు**






**అంతర్గాం, జూలై 30 (నినాదం):** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతర్గాం గ్రామంలో వరద ప్రభావాన్ని తగ్గించేందుకు టీటీఎస్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబోతు రవికుమార్ నాయక్ అత్యవసర చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గ్రామంలోని లోతట్టు ప్రాంతాలను స్వయంగా పరిశీలిస్తూ అధికా రులతో సమన్వయం చేసి సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారు. ప్రతి వర్షాకాలంలో వరద నీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇందిరమ్మ కాలనీ సమస్యను గుర్తించిన సర్పంచ్, పరిస్థితి మరింత విషమించకుండా వెంటనే జేసీబీని రంగంలోకి దించారు. ప్రత్యేకంగా తాత్కాలిక కాలువను తవ్వించి నిల్వ ఉన్న వరద నీటిని ప్రధాన డ్రైయినేజీ కాలువలోకి మళ్లించారు. దీంతో కాలనీలో నిలిచిపోయిన నీరు వేగంగా బయటకు వెళ్లిపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్య తలెత్తిన వెంటనే స్పందించి ప్రజల ఇబ్బందులను తగ్గించేలా చర్యలు చేపట్టిన సర్పంచ్ అంబోతు రవికుమార్ నాయక్‌ను కాలనీ ప్రజలు అభినందించారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.





# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు పోలీసుల హెచ్చరిక



**చింతలమానేపల్లి, జూలై 30 (నినాదం ):** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని వాగులు, వంకలు, కాజ్‌వేలు, లో-లెవల్ వంతెనలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని చింతలమానేపల్లి పోలీసులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో వాటిని దాటే ప్రయత్నం చేయడం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. పిల్లలు, పెద్దలు ఎవరూ ఈతకు వెళ్లరాదని, పాత ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, వంకలు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అలాగే చేపల వేటకు వెళ్లేవారు, నాటు పడవలు నడిపేవారు ప్రాణహిత నదిలో వరద తగ్గే వరకు వెళ్లరాదని స్పష్టం చేశారు. చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్‌డీఆర్‌ఎఫ్ (హాణ=ఖీ) బృందాలు అవసరమైన సామగ్రితో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం వెంటనే డయల్--100కు ఫోన్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

**ఎస్సీ కాలనీలో నిల్వ ఉన్న నీటి తొలగింపు**

చింతలమానేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న కొండయ్య మహారాజు దేవాలయం సమీపంలో భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దేవాలయ ఆవరణతో పాటు సమీపంలోని బోరుబావిలోకి మురికి నీరు చేరడంతో తాగునీటి కలుషితంపై ఆందోళన వ్యక్తమైంది. గ్రామ సర్పంచ్ మేకల పోషక్క ఉప సర్పంచ్ టోశీబ్రే శ్రీనివాస్ ఆదేశాల గ్రామ మున్సిపాలిటీ సిబ్బందితో ఉదయం నుంచే సంఘటనా స్థలంలో ఉండి మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి నిల్వ నీటిని తొలగించే పనులను పర్యవేక్షించారు. నీరు నిల్వ ఉండడం వల్ల చిన్నారులు, స్థానికులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని భావించి యంత్రాలు, సిబ్బంది సహాయంతో నీటిని బయటకు పంపించే చర్యలు చేపట్టారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కలుషితమైన నీటిని తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**కర్జవల్లి గ్రామంలో పరిశుద్ధ పనులు**

గ్రామపంచాయతీ పరిధిలోని నూతన ఎస్సీ కాలనీలో భారీగా వర్షపు నీరు నిల్వ చేరింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ చౌదరి నారాయణ ఆధ్వర్యంలో అధికారులు స్పందించి, జేసీబీ సహాయంతో కాలనీలో నిలిచిన వర్షపు నీటిని బయటకు మళ్లించే చర్యలు చేపట్టారు. డ్రైనేజీ మార్గాలను శుభ్రపరచి నీటి నిల్వ తగ్గించే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నికాడి గణేష్, మల్టీపర్పస్ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొని సహాయక చర్యల్లో భాగమయ్యారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ పంచాయతీ సూచించింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, తెలంగాణ
31 జులై 2026

## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం "సర్" మండల ప్రభాస్ అభియాన్

బిజెపి జిల్లా స్పోకెన్ రచ్చ చక్రధర్



**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంలో 24 గంటల మండల ప్రభాస్ అభియాన్ సందర్భంగా జూలై 30న గురువారం రోడా మేస్త్రి నగర్ డివిజన్ 279 లో బిజెపి జిల్లా స్పోక్ పర్సన్ రచ్చ చక్రధర్ పాల్గొన్నారు. కార్యకర్త పులి రాజు నివాసంలో ఆయన అల్పాహారంతో . కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శక్తి కేంద్రం ఇన్చార్జీలు, బి ఎల్ ఎ లతో సమావేశం నిర్ణయించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఓటర్ జాబితా సవరణ ప్రతి అర్హత కలిగిన ఓటర్ పేరు నమోదు మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓటర్ల పేర్లు తొలగించడం అంటే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడా మేస్త్రి నగర్ డివిజన్ కోఆర్డినేటర్ భానుచందర్ వర్మ, గడ్డం రామ్ రెడ్డి, ఎల్వీ రెడ్డి, టి రాము, గోవర్ధన్ రెడ్డి, గడ్డం ప్రతాప్ రెడ్డి, మాణిక్ రెడ్డి, నరేష్ గౌడ్, మని, కృష్ణ, నరసింహ, కృష్ణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన బోర్‌వెల్ ప్రారంభోత్సవం

ప్రజల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) కుత్బుల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరైన నూతన బోర్‌వెల్‌ను గురువారం మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బోర్‌వెల్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి అవసరమైన నీటి సౌకర్యం అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రవీణ్ గౌడ్, సతీష్ చక్రవర్తి, బాలరాజు, నాగదీప్ గౌడ్, పద్మా రెడ్డి, బాబి నీల, లక్ష్మి, పాపయ్య దొర, అంజయ్య, వీరేశం, దీపిక, వెంకటేశ్వరన్, రాజు, మహేష్, అభిద్, శ్రీకాంత్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మండలంలో క్రషర్, క్వారీలపై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ

**ఆమనగల్లు, జూలై 30(నినాదం):** ఆమనగల్లు మండలం అకుతోటపల్లి గ్రామంలో సర్వే నెం. 304లో ప్రతిపాదిత క్వారీలు, స్టోన్ క్రషర్ ఏర్పాటుపై గ్రామానికి చెందిన ప్రజలు మరియు రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో ఇవి ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా వాతావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్లాస్టింగ్, స్టోన్ క్రషింగ్, భారీ లారీల రాకపోకల వల్ల దుమ్ము, శబ్ద కాలుష్యం, ప్రమాదాల ముప్పు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్, గనులు మరియు భూగర్భశాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ ), తహసీల్దార్ కార్యాలయం సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ఈనెల 31న క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**మహాముత్తారం, జూలై 30 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలం స్తంభంపల్లి (పీకే) గ్రామానికి చెందిన కోడి సుగుణ (50) బుధవారం తన కుమార్తెలను కాటారం హాస్టల్‌లో దింపేందుకు వెళ్లింది. అనంతరం సాయంత్రం బోర్లగూడెం గ్రామానికి చేరుకుని, అక్కడి నుంచి తన బంధువు ఒల్లల రమణయ్య బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరింది. మార్గమధ్యంలో అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చిన ఎద్దును బైక్ ఢీకొనడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో కోడి సుగుణ తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి భర్త కోడి పోషం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ డి. రాజయ్య తెలిపారు.

## మృతుని కుటుంబానికి రూ.2 లక్షల పి ఎ జె జె బి వై చెక్కు అందజేత




**అమరచింత, జూలై 30, (నినాదం):** ఆత్మకూరు మున్సిపాలిటీ లోని సోం సాగర్ కు చెందిన కృష్ణమూర్తి అనే వ్యక్తి ఇటీవ మృతి చెందారు. బాధిత కుటుంబానికి గురువారం సొసైటీ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సభ్యులు పీఎం (జె జె బి వై) ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద మంజూరైన రెండు లక్షల చెక్కును బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా అశోక్ భూపాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద కేవలం 436కే 2 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చిందని ఇది ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కోఆర్డినేటర్ మస్తానయ్య మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలు వంటి అనేక కార్యక్రమాలను గ్రామాలలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

12 ఏళ్లగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం






**పటాన్చెరు, జూలై 30(నినాదం):** సమాజ సేవ, సుస్థిర అభివృద్ధి పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్లాస్ మేట్ నోట్ బుక్ లు, క్రేయాన్లు, పెన్నులు, పెన్సిళు , స్టేషనరీ కిట్లతో పాటు భోజనం ప్లేట్లను పంపిణీ చేసింది. చుట్టుపక్కల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతుగా, గత 12 సంవత్సరాలుగా గీతం నిరంతరంనిర్వహిస్తున్న సుదీర్ఘకాల అవుట్-రీచ్ కార్యక్రమంలో ఇది ఒక భాగం. ఈ పంపిణీ కార్యక్రమం, 'వ్యర్థాల నుంచి సంపద'( వెల్త్ ఔట్ ఆఫ్ వేస్ట్ -ఏవో) అనే నినాదంతో గీతం చేపడుతున్న సుస్థిరతా ప్రయత్నం. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ఆతిథ్య విభాగం సహకారంతో ప్రాంగణం నుంచి చదివేసిన వార్తాపత్రికలు, పాత రికార్డులు, పుస్తకాలు, ఇతర పునర్వినియోగ కాగితపు సామగ్రిని సేకరిస్తారు. ఈ సామగ్రిని రీసైక్లింగ్ కోసం ఐటీసీ పేపర్ బోర్డ్స్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ విభాగానికి అప్పగిస్తారు. ప్రతిఫలంగా, ఐటీసీ క్లాస్ మేట్ విద్యా ఉత్పత్తులను అందిస్తుంది. వీటిని పేద విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత రెండింటినీ గీతం ప్రోత్సహిస్తోంది. ఈ విద్యా కిట్లను గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్, గీతం పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనూజ్ తదితరులు పంపిణీ చేయగా, ఇ-క్లబ్ చైర్మన్ మాధవ్ భాస్కర్, ఇ-క్లబ్ సభ్యులు సహకరించారు. విద్యార్థులు నోట్ బుక్ లు, స్టేషనరీ కిట్లను ఎంతో ఉత్సాహంగా స్వీకరించి, చిరునవ్వులతో, హృదయపూర్వక కృతజ్ఞతతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు గీతం, ఐటీసీ అందిస్తున్న నిరంతర మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని సృష్టించే కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్య, పర్యావరణ సుస్థిరత, అర్థవంతమైన సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని చెప్పారు.

## ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధనకు మద్దతుగా నేడు బైక్ ర్యాలీ

- రేపు పట్టణ బంద్‌కు సన్నాహాలు



**ఆలేరు, జూలై 30(నినాదం):** ఆలేరును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న ఆలేరు పట్టణ బంద్‌ను విజయవంతం చేసేందుకు గురువారం విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక మిల్క్ సొసైటీ నుంచి కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఆలేరు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగగా, రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఆలేరు ప్రాంత ప్రజల పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి దృష్ట్యా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అత్యవసరమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ, శుక్రవారం నిర్వహించే పట్టణ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యాపారులు, యువజన సంఘాలు, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. బంద్ విజయవంతం చేయడం ద్వారా ఆలేరు ప్రజల ఆకాంక్షను ప్రభుత్వానికి బలంగా తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై బంద్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కోసం చేపడుతున్న ఈ బంద్‌కు ప్రజలందరూ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై లు. సాంబమూర్తి,సాయి శశాంక్






**మహాదేవపూర్. జులై 30. (నినాదం ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలనేపథ్యంలో ఉమ్మడి మండలప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మహాదేవపూర్ ఎస్ ఐ ఎం. సాంబమూర్తి, పలిమెల ఎస్సై సాయి శశాంక్ లు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు మట్టి ఇళ్లలో నివసించే ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వానలకు గోడలు నానిపోయి బలహీనంగా ఉన్నట్లు కనిపిస్తే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఎవరూ తాకరాదని, విద్యుత్ సంబంధిత ప్రమాదాలలోపాలు గమనించినట్లయితే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. రైతులు వ్యవసాయ పొలాల వద్ద మోటార్లు ఆన్ లేదా ఆఫ్ చేసే సమయంలో తడి చేతులతో ముట్టుకోవద్దని విద్యుత్ పరికరాలను తాకకుండా తగు జాగ్రత్త వహించాలని, విద్యుత్ లీకేజీ అనుమానం ఉన్నప్పుడు మోటార్లను ఉపయోగించరాదని తెలిపారు. వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించే సమయంలో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించరాదని, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు మరియు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే ప్రజలు వెంటనే డయల్ 100 కు లేదా మహాదేవపూర్ ఎస్ ఐ మొబైల్ నంబర్ 8712658116,పలిమెల పోలీస్ స్టేషన్ నెంబర్ 6301754440 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు.

## మానవ హక్కుల పరిరక్షణపై ప్రజలలో అవగాహన

- డాక్టర్ ప్రదీప్ అరుణోదయ



**అల్వాల్, జూలై 30 (నినాదం):** మానవ హక్కుల పరిరక్షణ పై ప్రజలలో అవగాహన తమ కమిటీ ప్రధాన ఉద్దేశమనిఅఖిల భారతీయ మానవ హక్కులు కమిటీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ ప్రదీప్ అరుణోదయ అన్నారు. ఆయన మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడమే తమ కమిటీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రతి వ్యక్తికి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవంతో జీవించే హక్కు భారత రాజ్యాంగం మరియు మానవ హక్కుల చట్టాల ద్వారా కల్పించబడిందని, ఈ హక్కులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, కార్మికులు మరియు ఇతర బలహీన వర్గాలపై జరిగే హింస, వివక్ష, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా, గృహ హింస, లైంగిక వేధింపులు, కుల వివక్ష, చట్టవిరుద్ధ నిర్బంధం వంటి మానవ హక్కుల ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని ఆయన అన్నారు. ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినట్లు ప్రజలు గమనించినా, లేదా తాము బాధితులైనా వెంటనే అఖిల భారతీయ మానవ హక్కులు కమిటీని సంప్రదించాలని కోరారు. బాధితులకు కమిటీ అండగా నిలిచి, చట్టపరమైన సహాయం అందించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.

**ఫిర్యాదులు మరియు సహాయం కోసం**

**సంప్రదించవలసిన ఫోన్ నంబర్:** 9951111921. సోషల్ మీడియా ద్వారా కూడా కమిటీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ పాట్రన్ నర్సింగ్ రావు, లీగల్ అడ్వైజర్- నర్సింగ్ రాజ్, కో-ఆర్డినేటర్ దుర్గాప్రసాద్, డిప్యూటీ కో-ఆర్డినేటర్లు హరీష్ అరుణోదయ, శరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్- గజానంద్, సెక్రటరీ- రితీష్ రాజ్, జాయింట్ సెక్రటరీ- రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ- రాహుల్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీ- నిహారిక, పబ్లిసిటీ ఆఫీసర్- నరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల జనరల్ బాడీ సమావేశాలు...

పాల్గొన్న ఎమ్మెల్యే




**ఆమనగల్లు, జూలై 30(నినాదం):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, కడ్తాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొని, మండల అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## పౌర హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

గుండ్లగూడెంలో పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక సమావేశం



**ఆలేరు, జూలై 30(నినాదం):** పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో గురువారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారిని కులం పేరుతో వివక్షకు గురిచేయడం, అవమానించడం చట్టవిరుద్ధమని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా పరస్పర గౌరవంతో, సామరస్య వాతావరణంలో జీవించాలని పిలుపునిచ్చారు. కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సత్యాంజనేయ ప్రసాద్, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజా రేఖల, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పూర్ణ చందర్, పంచాయతీ కార్యదర్శి గణగాని శశికాంత్ గౌడ్, గ్రామ పాలన అధికారి (జీపీఓ) శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న జరిగే ఏఐటీయూసీ జిల్లా నాలుగవ మహాసభను విజయవంతం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు




**ఎల్బీనగర్, జూలై 30, (నినాదం):** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్( ఏఐటియుసి ) రంగారెడ్డి జిల్లా నాలుగోవ మహాసభ ఆగస్టు 2న తుక్కుగూడలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఈ మహాసభకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. చంద్రయ్య లు హాజరవుతున్నారని పర్వతాలు తెలిపారు. జిల్లాలో ఏఐటీయూసీ విస్తరణకు భవిష్యత్తు ఉద్యమాలకు కార్మికుల సమస్యలు, కార్మికులకు వైద్య సదుపాయాల కోసం జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ నియమించాలి, వలస కార్మికుల సమస్యల పై మహాసభలో చర్చించి నిర్ణయాలు చేస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాల పై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు పై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తు నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కే చందుయాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్ పి. దేవేందర్ గౌడ్, కొమ్మ గళ్ళ రాజు యాదగిరి, శివ అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు నూతన కార్యవర్గ ఎన్నిక





**సూర్యాపేట ప్రతినిధి, జూలై 30 (నినాదం):** నూతనకల్ మండల శాఖ పిఆర్టియు అధ్యక్షుడిగా ఉప్పు నాగయ్య ప్రధాన కార్యదర్శిగా సామ ఇంద్రారెడ్డి ఎన్నికయ్యారు . గురువారం పి ఆర్ టి యు జిల్లా కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా విరబోయిన వెంకటేశ్వర్లు మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా ఊటుకూరు కల్పన మండల ఉపాధ్యక్షులుగా మేడ సాయిలు మహిళా ఉపాధ్యక్షులుగా బత్తిని రజిత మండల కార్యదర్శిగా మామిడి సురేందర్ కన్నకంటి సైదయ్య మహిళా కార్యదర్శిగా ధరావత్ శాంతి వీరలక్ష్మి ఎన్నికయ్యారు. సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తూ పిఆర్టియు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం వారిని శాలువతో సత్కరించారు .

శుక్రవారం, తెలంగాణ
31 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జిల్లా శాఖల అధికారులకు వివరణ కోరుతూ లేఖలు : ఎంపీడీవో సుభాషిని



**చుంచుపల్లి, జూలై 30 (నినాదం):** చుంచుపల్లి మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన మండల శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత జిల్లా శాఖాధిపతులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీడీవో సుభాషిని తెలిపారు. జడ్పీ సీఈఓ నాగలక్ష్మి ఆదేశాల మేరకు సమావేశానికి హాజరుకాని అధికారుల నుంచి వివరణ కోరుతూ సంబంధిత జిల్లా శాఖల అధికారులకు లేఖలు పంపుతున్నట్లు వెల్లడించారు. మండల స్పెషల్ ఆఫీసర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి మొత్తం 19 శాఖలను ఆహ్వానించగా, 11 శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన ఎని మిది శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. గైర్హాజరైన శాఖల్లో విద్యుత్, వ్యవసాయ, అటవీ, ఎక్సైజ్, మత్స్య, పోలీస్, విద్యాశాఖ, ఇరిగేషన్ శాఖలు ఉన్నాయి. ఈ శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు లభించకపోవడంతో సమావేశంలో అసంతృప్తి వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుభాషిని మాట్లాడుతూ, సమావేశం నిర్వహిస్తున్న విషయాన్ని అన్ని శాఖలకు ముందుగానే అధికారికంగా తెలియజేసినప్పటికీ కొందరు అధికారులు హాజరు కాలేదన్నారు. గైర్హాజరైన అధికారుల నుంచి వివరణ కోరుతూ జడ్పీ సీఈఓ ద్వారా సంబంధిత జిల్లా శాఖాధిపతులకు లేఖలు పంపిస్తున్నామని, కలెక్టర్‌కు కూడా నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు ఇచ్చే వివరణల ఆధారంగా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇకపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజాప్రతినిధులు లేవనెత్తే సమస్యలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు.

## సీనియర్ న్యాయవాది ఎం.ఏ. రజాక్ ఆకస్మిక మృతి

దమ్మపేట బార్ అసోసియేషన్ తీవ్ర దిగ్భ్రాంతి..

గౌరవార్థం గురువారం కోర్టు విధులు బహిస్కరణ..!



**దమ్మపేట, జూలై 30(నినాదం):** సీనియర్ న్యాయవాది ఎం.ఏ. రజాక్ ఆకస్మిక మరణం స్థానిక న్యాయవాద వర్గాల్లో తీవ్ర విషాదం నింపింది. ఆయన మరణవార్త తెలుసుకున్న దమ్మపేట బార్ అసోసియేషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం అత్యవసర జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో న్యాయవాదులందరూ పాల్గొని దివంగత సీనియర్ న్యాయవాది రజాక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. రజాక్ మృతి బార్ అసోసియేషన్‌కు తీరని లోటని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంఘం తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రజాక్ మృతికి సంతాపంగా, ఆయనపై ఉన్న గౌరవ సూచకంగా దమ్మపేట బార్ అసోసియేషన్ గురువారం కోర్టు విధులను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళి మోహన్, జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, మారం సతీష్ కుమార్ బాబు, టీ.ఆడమ్స్, ఎస్కే దర్గా వలి, గొల్ల భవాని కృష్ణ యాదవ్, నల్లపు ఉదయ్ కుమార్, టి అరుణ కుమారి, కాలం, సంధ్యారాణి, తామ బాలరాజు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వాగుల వద్దకు వెళ్లొద్దు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

యామాపూర్-ఫకీర్ కొండాపూర్ వాగును పరిశీలించిన

కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**మెట్ పల్లి జూలై: 30 (నినాదం):** జగిత్యాల జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్--ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగును జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం పరిశీలించారు. వాగులో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అధికారులు పరిస్థితిపై ఆరా తీశారు. వాగులు, వంకలు ప్రమాదకర స్థాయిలో ప్రవహించే అవకాశాలు ఉన్నందున ప్రజలు వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, నదులు, వాగుల ప్రవాహాన్ని చూసేందుకు ఎవరూ వెళ్లవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాది పూర్తి చేసుకున్న 'ఆపరేషన్ కవచ్'.. నేరాలపై ఉక్కుపాదం

జిల్లా ఎస్పీ. ఎం. రాజేష్ చంద్ర





**కామారెడ్డిప్రతినిధి, జూలై 30(నినాదం):** జిల్లా పోలీసుల ప్రతిష్టాత్మక 'ఆపరేషన్ కవచ్' విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో 2025 జూలై 25న ప్రారంభమైన ఈ ప్రీవెంటివ్ పోలీసింగ్ కార్యక్రమం ద్వారా రాత్రి వేళల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణలో పోలీసులు విశేష ఫలితాలు సాధించారు. గత ఏడాదిలో 6 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 18 మందిని అరెస్టు చేయడంతో పాటు రూ. 2.01 కోట్ల విలువైన 403.405 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్రమ ఇసుక, పశువులు, పీడీఎస్ బియ్యం రవాణాపై కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా రవాణా కేసులో రూ. 43 లక్షల నగదును కూడా సీజ్ చేశారు. అదే కాలంలో 18 దొంగిలించిన మోటార్ సైకిళ్లు, 5 దేశీయ తుపాకులు, ఒక ఎయిర్‌గన్ స్వాధీనం చేసుకుని, ఆలయాలు, ఏటీఎం దొంగతనం కేసులను ఛేదించారు. ఏడాదిలో 5.16 లక్షల వాహనాలు తనిఖీ చేయగా, 3,572 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ట్రాక్టర్ దొంగతనం కేసును రెండు గంటల్లోనే ఛేదించడం, నాగిరెడ్డిపేట్‌లో ఆటో దొంగలను గ్రామస్తుల సహకారంతో పట్టుకోవడం, సదాశివనగర్ ఆలయ చోరీ కేసు ఛేదించడం, అడవి జంతువుల వేటగాళ్లను అరెస్టు చేయడం వంటి చర్యలు ప్రజల ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, రాత్రి తనిఖీలు ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసమేనని తెలిపారు. ఆపరేషన్ కవచ్‌లో విశేష సేవలందించిన అధికారులు, సిబ్బందిని నగదు పురస్కారాలతో సత్కరించారు.

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఘనంగా సత్కారించిన కాంగ్రెస్ నేతలు

శాసనసభ హామీల అమలు కమిటీ సభ్యుడిగా నియామకంపై హర్షం

హామీల అమలుకు నిరంతరం శ్రమిస్తా:ఎమ్మెల్యే

నియోజకవర్గానికి దక్కిన గౌరవం: కక్కిరాల రమేష్...



**దమ్మపేట, జూలై 30(నినాదం):** శాసనసభ హామీల అమలు కమిటీ సభ్యులుగా నియమితులైన అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణను దమ్మపేట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో శాసనసభ హామీల అమలు కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించిన ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరేలా ఈ కమిటీ ద్వారా ప్రత్యేక కృషి చేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రగతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలూ శ్రమిస్తానని, కార్యకర్తలు, నాయకులు అందిస్తున్న మద్దతు మరువలేనిదని ఆయన పేర్కొన్నారు.

**నియోజకవర్గానికి దక్కిన గొప్ప గౌరవం: కక్కిరాల రమేష్...**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే మన ఎమ్మెల్యే ఆదినారాయణకు ఈ కీలక పదవి దక్కడం అశ్వారావుపేట ప్రజలందరికీ దక్కిన గౌరవమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే నాయకత్వంలో మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు వంకా జానకిరామ్, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, రావు గంగాధర్ రావు, సర్పంచ్ లు కూరం అర్జునరావు, గురుమూర్తి, పూనెం వెంకటేశ్వరరావు, మెచ్చు ఈదప్ప, చలపతిరావు, మోడియం వెంకటేశ్వరావు, వనమాల శ్రీనివాసరావు, తాటి రాము, కూరం నగేష్‌లతో పాటు యువ నాయకులు కర్లపూడి బాలు, కటికనేని ఆదిత్య, వగ్గెల నవీన్, వీరభద్రం, అన్నవరపు నాగేంద్ర తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామ పంప్‌హౌస్‌ను సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు

సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం: పావని గౌడ్



**అశ్వాపురం, జూలై 30(నినాదం):** శ్రీభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పావని గౌడ్ గురువారం అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు పరిధిలోని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల్లో సీతారామ ప్రాజెక్టు ఒకటని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతాంగ అభివృద్ధికి బాటలు వేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇటువంటి నీటిపారుదల ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించాయని ఆమె అన్నారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణలోని రైతులకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేయడం సంతోషకరమని అన్నారు. స్థానిక రైతులకు గోదావరి జలాలు చివరి ఎకరం వరకు చేరేలా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అ దేవి ధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, తగిన సమయంలో తెలంగాణ ప్రజలు తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు జాలే రామకృష్ణారెడ్డి, సర్పంచులు మర్రి సంధ్య, కోర్స అలివేలు, మండ్రు రామకృష్ణ, కోండ్రు సోమయ్య, మాజీ సర్పంచ్ కోడి కృష్ణవేణి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ చల్లా రాజేష్, మండల బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ శివారపు బాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెన శ్రీను, మాజీ ఎంపీటీసీ గౌర్రెముచ్చు వెంకటరమణ, నాయకులు కదారి వేణు, మందా హుస్సేన్, శెట్టిపల్లి శేఖర్, హర్షవల్లి పవన్, పొడిశెట్టి రాములు గౌడ్, చలమల్ల ఉపేందర్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, మల్లేష్ గౌడ్, కాదర్ గౌడ్, బర్ల మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై యువత అప్రమత్తంగా ఉండాలి

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న




**కామారెడ్డిప్రతినిధి, జూలై 30(నినాదం):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సంయుక్తంగా మిషన్ శక్తి పథకంలో భాగంగా గురువారం కామారెడ్డి పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని అన్నారు. అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, దానికి దారితీసే ప్రధాన కారణాలు ఏమిటి, యువత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, సెల్‌ఫోన్ వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ తరపున పాల్గొన్న న్యాయవాది కె. సిద్ధిరాములు విద్యార్థులకు న్యాయపరమైన హక్కులు, మౌలిక హక్కులు, మహిళలు, పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాజాత బృందం పాటలు, ప్రదర్శనల ద్వారా మానవ అక్రమ రవాణా నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత వంటి అంశాలపై విద్యార్థులను చైతన్యపరిచింది. ఈ కార్యక్రమంలో ఆర్‌కే డిగ్రీ కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, అమృత దత్తహరి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాల అప్రమత్తతతో అభివృద్ధి పనులపై దృష్టి..

– మెట్ పల్లి మున్సిపల్ కౌన్సిల్‌లో 22 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం





**మెట్‌పల్లి, జూలై 30: ( నినాదం):** పట్టణ అభివృద్ధి, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మెట్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని 22 అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో వీధిదీపాల సమస్యను ప్రస్తావిస్తూ నాణ్యమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఏ వార్డులోనూ వర్షపు నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. దెబ్బతిన్న కల్వర్టులు, మురుగుకాలువలను వెంటనే పునర్నిర్మించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట్ల కొత్త సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసేందుకు కౌన్సిల్ కట్టుబడి ఉందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలను ప్రజలు వెంటనే ఖాళీ చేసి భద్రతా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, డీఈఈ నాగేశ్వరరావు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తలుపునూరు-రేవల్లి ప్రధాన రహదారి ప్రమాదకర మూలమలుపు.. ప్రమాదాల భయం..

సంబంధిత అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**రేవల్లి జూలై 30 (నినాదం) :** వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని తలుపునూరుగ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో కెనాల్ కాల్వపక్కన ఉన్న ప్రమాదకర మూలమలుపు వాహనదారులకు ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలకురిసిన వర్షాలతో రహదారిపై గుంతలు ఏర్పడటంతో పాటు బురద పేరుకుపోయిప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మూలమలుపుస్పష్టంగా కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు,ప్రతిఫలించే సూచికలు, రక్షణ గోడలు వంటి భద్రతా చర్యలు చేపట్టి,దెబ్బతిన్న రహదారికి వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు సంబంధితఅధికారులను కోరుతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద తగిన హెచ్చరికలు, రహదారి భద్రతా చర్యలు ప్రమాదాలను తగ్గించడంలో కీలకమని ప్రయాణికులు తెలిపారు.

## ఐసీడీఎస్ నిధుల తగ్గింపుపై 'సిఐటియు' ఆగ్రహం

కేంద్ర బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు అన్యాయం...

లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి..!పిట్టల అర్జున్




**దమ్మపేట, జూలై 30(నినాదం):** కేంద్ర బడ్జెట్లో ఐసీడీఎస్‌కు చాలా తక్కువ నిధులు కేటాయించడం వల్లే అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ విమర్శించారు. మండలంలోని దురదపాడు, చలమప్పగూడెంలో గురువారం నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్స్ సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు సరైన పోషకాహారం అందించడం, మాతాశిశు మరణాలు తగ్గించే ప్రధాన లక్ష్యంతో ఏర్పాటైన ఐసీడీఎస్ వ్యవస్థ.. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆ ఉద్దేశాన్ని నెరవేర్చలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచడంలో, ఉద్యోగ భద్రతతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 10న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో చేపట్టే 'జైలు భరో' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి ంఘుతో పాటు సంఘం నాయకులు సూరమ్మ, జ్యోతి, వెంకటేశ్వరమ్మ, శ్రీదేవి, వజ్రమ్మ, వెంకటలక్ష్మి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు...పొంగుతున్న భీమేశ్వర వాగు



**కామారెడ్డిప్రతినిధి, జూలై 30(నినాదం):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి సెగ్మెంట్లోని తాడ్వాయి మండలంలో వాగులు, వంకలు, చెరువులు, బావులు నీటితో నిండిపోయి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు సాగునీటి అవసరాలను తీర్చడంతో రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. మండలంలోని సంతాయిపేట్ గ్రామ సమీపంలోని భీమేశ్వర వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. వాగు దాటే ప్రమాదం ఉన్నందున రహదారికి అడ్డుగా ట్రాక్టర్లను నిలిపి వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రజలు అటు వైపు వెళ్లకుండా పోలీసులు పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్ఐ. నరేష్ మాట్లాడుతూ.. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతి ఉన్న వాగులు, వంకలను దాటే ప్రయత్నం చేయవద్దని, శిథిలావస్థకు చేరిన ఇళ్లు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కూలిపోయే అవకాశం ఉన్న నిర్మాణాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, ప్రజల భద్రతే తమ మొదటి ప్రాధాన్యమన్నారు.


## శ్రీరామచంద్ర కళాశాలకు యూజీసీ అటానమస్ హోదా



**లక్ష్మీదేవిపల్లి, జూలై 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భారత ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయ మంజూరి సంఘం (యూజీసీ) అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదాను మంజూరు చేసింది. ఈ హోదా 2026--27 విద్యా సంవత్సరం నుండి 2030--31 విద్యా సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల కాలానికి అమలులో ఉండేలా యూజీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. పద్మ హర్షం వ్యక్తం చేస్తూ, కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సి పి డి సి సభ్యులు, తల్లిదండ్రులు, ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన సహకార ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఐక్యూఏసి కో-ఆర్డినేటర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... అటానమస్ హోదా ద్వారా విద్యార్థులకు సమకాలీన అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలు, నైపుణ్యాధారిత కోర్సులు, వినూత్న బోధనా విధానాలు, పరిశోధన, ఉపాధి అవకాశాలకు అనుసంధానమైన విద్యను అందించే అవకాశం మరింత విస్తృతమవుతుందని తెలిపారు.

## వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ట్రైని డిప్యూటీ కలెక్టర్‌డతహసీల్దార్ ఆదేశం...



**దమ్మపేట, జూలై 30(నినాదం):** అల్పపీడన ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని దమ్మపేట మండల డిప్యూటీ కలెక్టర్ (ట్రైని) ఉ తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజల రక్షణే ధ్యేయంగా ఆయన పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిండుగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, కాల్వల ప్రవాహ ప్రాంతాలకు ఎవరూ వెళ్లకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా మత్స్యకారులు, స్థానికులు చేపల వేటకు వెళ్లడం పూర్తిగా నిలిపివేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున, పరిస్థితి సద్దుమనిగే వరకు ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కోరారు. గ్రామాల్లోకి ఎక్కడైనా వరద నీరు వచ్చినా, అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం, తెలంగాణ
31 జులై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలు, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. విద్యార్థులకు ఎస్ఐ రాజేష్ సూచన



**అశ్వాపురం, జూలై 30(నినాదం):** అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలన, యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు అధ్యక్షతన స్టూడెంట్ కౌన్సిలర్ సి.హెచ్. వీరాజు సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు,ఇతర చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహభావంతో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషుబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితానికి బంగారు భవిష్యత్తును నిర్మించుకునే అత్యంత కీలకమైన సమయమని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, విలువలు, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వంతో సేవాభావాన్ని చాటుదాం




**భిక్కనూర్, జూలై 30 (నినాదం):** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో భారత రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా శాఖ, నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రెడ్ క్రాస్ స్పెషల్ మెంబర్‌షిప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్ శశికుమార్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సభ్యత్వం ద్వారా ప్రతి ఒక్కరూ మానవతా సేవలో భాగస్వాములు కావచ్చని తెలిపారు. ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో రెడ్ క్రాస్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. సభ్యత్వ నమోదు గడువు శుక్రవారంతో ముగియనున్నందున అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సభ్యత్వం పొందాలని కోరారు. ఆర్‌కే డిగ్రీ కళాశాల డైరెక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాను తెలంగాణలో అత్యధిక రెడ్ క్రాస్ సభ్యత్వాలు కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డా. ఆర్. సుధాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భిక్కనూర్ తహసీల్దార్ సునీత, ఎంపీడీవో రాజ్‌కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. బి. అంజయ్య, డా. హరిత, అధ్యాపకులు డా. మోహన్‌బాబు, డా. నాగరాజు, డా. లలిత, డా. సబిత, డా. టీ. ప్రతిజ్ఞ, డా. ఎస్. నారాయణ గుప్తా, డా. రమాదేవి, శ్రీమాత, వైశాలి, కనకయ్య, అఫ్రిన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు పట్ల ఆసక్తి వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పథకంలో పాత పద్ధతినే కొనసాగించాలి

నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి ..తెలంగాణ రైతు సంఘం డిమాండ్




**వైరా జూలై 30( నినాదం ):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పాత పద్ధతిని కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో తెలంగాణ రైతు సంఘం, సిఐటియూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో "జైల్ భరో" సన్నాహక సదస్సు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, పాత పద్ధతి ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికుల నాలుగు లేబర్ కోడ్ లు రద్దుచేసి కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న హక్కులను పాత పద్ధతుల్లో కొనసాగించాలని, ఉపాధి హామీ పనిని గతంలో లాగే కొనసాగించాలని, అమెరికాతో వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం, సిఐటియూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తారీఖున జరుగు జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, తూము సుధాకర్, కొంగర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బెజవాడ వీరభద్రం, తోట నాగేశ్వరావు, బొంతు సమత, కిలారు శ్రీనివాసరావు, బాజోజు రమణ, మాడపాటి మల్లికార్జునరావు, గుమ్మా నరసింహారావు, ఓర్సు సీతారాములు, షేక్ మజీద్ బీ, షేక్ రెహనా, గరిడేపల్లి సుబ్బారావు, సామినేని బాబురావు, నర్వనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

45వ రోజు అఖిలపక్ష ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

## తలుపునూరు గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి




**రేవల్లి జూలై 30 (నినాదం) :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోనితలుపునూరు గ్రామాన్ని పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షనాయకుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 45వ రోజుకు చేరుకున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తలుపునూరు గ్రామ ప్రజలు విద్య, వైద్యం, వ్యాపారం, ప్రభుత్వ కార్యాలయాల పనుల కోసం ఎక్కువగా నాగర్‌కర్నూల్ పట్టణానికే వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ప్రజల రాకపోకలు, పరిపాలనా సౌలభ్యం, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు తమ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని దీక్షకు సంఘీభావం ప్రకటించారు.

ఆగస్టు 10న జరిగే

# "జైల్ భరో " ను జయప్రదం చేద్దాం

- కార్మిక హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్స్
- కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు

**సంగారెడ్డి బ్యూరో, జూలై 30 (నినాదం):** కార్పొరేట్లకు అనుకూల, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నది. ఎందరో పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారు. నాడు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజాతంత్రవాదులు పోరాడాలి. క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలి. అందుకోసం దేశవ్యాప్తంగా 2026 ఆగస్టు 10న జరిగే "జైల్ భరో" ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు అన్నారు. ఈరోజు సీఐటీయూ సంగారెడ్డి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సుందరయ్య భవన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరైనారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను దుందుడుకుగా అమలు చేస్తున్నది. అందులో భాగంగానే లేబర్ కోడ్ల అమలుకు ఫైనల్ రూల్స్ నోటిఫై చేసింది. విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. సులభతర వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసింది. రోజువారీ పని దినాన్ని 8 గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధించారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్లు కష్టతరం చేశారు. ఉద్యోగ భద్రతను పాతర వేశారు. 300 మంది లోపు పనిచేసే కంపెనీలో కార్మికులను



ఎప్పుడైనా నోటీసు లేకుండా తొలగించేందుకు "హైర్ ఒ ఫైర్" విధానాన్ని తెచ్చారు. వేతనాల కోడ్లో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడారు. సామాజిక భద్రతా కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం–పని పరిస్థితుల కోడ్లతో భవన నిర్మాణం, హమాలీలు, ట్రాన్స్పోర్ట్, బీడీ తదితర అసంఘటితరంగ కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేశారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ఐకెపి విఓఎ, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఆరోగ్య శాఖలలో వివిధ స్కీంలలో కోటిమంది వర్కర్లు పనిచేస్తున్నారు. వీరు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే స్థితి లేదు. లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు, కార్మికవర్గం కోల్పోతాము. 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే వరకు పోరాడుదాం. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి ఎం, యాదగిరి నాయకులు యాదగిరి, సదానందం, సువర్ణ, సునీత,లక్ష్మణ్ నాగరాజు నర్సింలు మహేష్ రాజు సంగీత సూరిసా అలవేణి మంజుల నరసమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న ఏజెన్సీలు రద్దు చేయాలి

ఏజెన్సీలకు సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయాలి

నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు

మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్



**సంగారెడ్డి బ్యూరో, జులై 30 (నినాదం):** కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కింద నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేశారు అవినీతికి పాల్పడుతున్న ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వం ద్వారా ఉద్యోగాలు నోటిఫికేషన్ వెయ్యాలని ఏజెన్సీలకు సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మెడికల్ కళాశాల ముందు ధర్నా నిర్వహించి అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూలి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే ఏజెన్సీలు,అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు ఏజెన్సీలకు వత్తాస్తు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచే స్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలని ఆయన అన్న లేనిపక్షంలో భవిష్యత్తులో ఏమన్నా జరుగుతే దీనికి బాధ్యత ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అధికారులు వహించాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కే,యాదగిరి కే, సదానంద శోభ సునీత లక్ష్మీ ప్రియ మొగులమ్మ భాగ్యలక్ష్మి శేఖర్ నాగరాజు, మహేందర్ రెడ్డి సురేష్ మల్లేశం మహేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చెయ్యొద్దు అభివృద్ధికి సహకరించండి

సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి





**ములకలపల్లి, జూలై 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మూకమామిడి పంచాయతీ పరిధిలో మొగరాలగుప్ప గ్రామములో ఉమ్మడి ములకలపల్లి పంచాయితీ ఉన్నప్పుడు 2015-16 సంవత్సరములలో పోసిన సిసి రోడ్డు గత 8 ఎనిమిది సంవత్సరాల నుండి సీసీ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి రోడ్డు కుంగిపోయి ప్రజలు ఇళ్లల్లో వాడుకున్న నీళ్లు కూడా రోడ్డుపైనే నిల్వ ఉండి దుర్వాసన వచ్చేది అని ఎండాకాలం కూడా నీళ్లు ఎటు పోకుండా అక్కడే నిల్వ ఉండేది. ఈ విషయాన్ని వార్డు సభ్యులకు తెలియపరిచారు. వార్డు సభ్యులు పాలకవర్గం దృష్టికి తీసుకురాగా సమస్యను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి దృష్టికి తీసుకెళ్ళమని సీసీ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ ఏర్పాటు త్వరలో చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని తెలియపరిచారు. కొందరు పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులు కార్యక్రమాలు ఓర్వలేక ఎమ్మెల్యే అనుచరులమని చెప్పి కావాలని పత్రిక విలేకరులను తప్పు దోవ పట్టిస్తూ తప్పుడు సమాచారం ఇచ్చి వార్త రాయిస్తున్నారు. ఇది అవాస్తవం దయచేసి పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి. అవార్డు ప్రజలు వార్డు సభ్యురాలిని తనం పావని కోరగా అప్పటివరకు మురుగునీరు నిల్వ ఉండకుండా తాత్కాలికంగా మట్టి పోయించమని వార్డు సభ్యుని కోరారు. అందువల్ల గ్రామంలో గ్రామస్తులు ఇళ్లకు మట్టి పోయిస్తున్న క్రమంలో పోయించడం జరిగింది. బాగున్న సిసి రోడ్డుమీద ఎవరు మట్టి పోయారు. సమస్య ఉంటేనే దానికి ఏదైనా మార్గం చూస్తారు. కొత్తగా పోసిన గ్రావెల్ మట్టి వల్ల వర్షం చినుకులకు నీరు చేరింది. విషయాన్ని మీడియా మిత్రులు కూడా ప్రచురించేటప్పుడు గమనించాలి. అక్కడ ఎలాంటి ఏ విధమైన సీసీ రోడ్డును పాడు చేయలేదు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయలేదు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులను చూడలేక కొందరు కావాలని పాలకవర్గం మీద బురద చల్లుతూ,అసత్య ప్రచారాలు చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తెలిపారు. పంచాయతీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో ఇంకా అభివృద్ధి చేయవలసిన పనులు చాలా ఉన్నాయని,పంచాయతీ లో నిధులు లేకపోవడంతో కొన్ని కార్యక్రమాలు చేయలేకపోతున్నామని. పంచాయితీకి నిధులు ప్రభుత్వం విడుదల చేసినప్పుడు మిగతా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## నారు పోసిన రైతులను ఆదుకోండి

మూకమామిడి ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్ట్ కాలువ నీళ్లు వదలాలి

ఎమ్మార్వో స్వాతి బిందుకు వినతి పత్రం అందజేసిన

సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి



**ములుకలపల్లి, జూలై 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల ఎమ్మార్వో స్వాతి బిందుకు నీతి పత్రం సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి నినో ప్రభావంతో వర్షాలు సరిగా పడకపోవడంతో మూకమామిడి ప్రాజెక్టు చెరువు నిండకపోవడంతో ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులు నారు పోసి వరి నాట్ల కోసం ప్రాజెక్ట్ నీళ్ల కోసం ఎదురుచూస్తూ ఆందోళన చెందుతున్నారని. గురువారం ములకలపల్లి మండల తహసిల్దార్ స్వాతి బిందుకు సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. రైతులతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. సీతారామ ప్రాజెక్ట్ కాలువ నీళ్లు మూకమామిడి ప్రాజెక్టుకు వదలాలని ఆల్ నీనో ప్రభావం వల్ల వర్షాలు పడకపోవడంతో ప్రాజెక్టు నిండకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే రైతులను ఆదుకోవాలని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ నుండి యుద్ధ యుద్ధప్రతి భవన మూకమామిడి ప్రాజెక్టుకు నీళ్లు వదలాలని కోరారు. మూకమామిడి గ్రామపంచాయతీ మరియు చవిటిగూడెం గ్రామపంచాయతీ రైతులు ఇప్పటికే వేలాది ఎకరాల్లో వరి నారు పోశారు అని,నారు దశలో ఉండగానే నీరు అవసరం కావడంతో రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. కానీ ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడటంతో ప్రాజెక్టు చెరువు నిండలేదు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి నీటిని వెంటనే మూకమామిడి ప్రాజెక్టులోకి విడుదల చేయాలని కోరారు .ప్రభుత్వం వెంటనే స్పందించి నీరు విడుదల చేస్తే వేలాది ఎకరాల పంటలు కాపాడబడతాయని రైతుల తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి లక్ష్మణ్,శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,ఎర్ర గొర్ల రామారావు, ఓరుగంటి శీను అశోక్ శివ మరియు రైతులు పాపారావు కాంతారావు రాజులు నాగేష్ వెంకటేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని... ధ్యానంతోనే ఆత్మసంతృప్తి.

చాలీసా పారాయణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు



**జవహర్ నగర్, జులై 30, (నినాదం):** భగవంతుని ధ్యానంలోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని ఆత్మ సంతృప్తి మోక్షమార్గానికి మొదటి మెట్టు హనుమాన్ చాలీసా యే అని అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం అందరికీ శ్రేయస్కరం... శుభకరం దినకరమన్నారు. సదాచారి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా కార్యక్రమానికి జవహర్ నగర్ సీనియర్ నాయకులు డిఎస్ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు గురువారం ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదు రోజులు ప్రతిరోజు 108 హనుమాన్ చాలీసా పారాయణాలు చేయాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం జవహర్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలందరికీ ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమానికి వర్షం కారణంగా అంతరాయం కలిగినప్పటికీ హనుమాన్ చాలీసా పారాయణాన్ని సదా చారి గురుస్వామి వారి బృందం నిరాశ నిస్పృహలకు గురి కాకుండా ఉత్సాహంగా చాలీసా పారాయణాన్ని కొనసాగించడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మండల సురేందర్, ఆకుల నరసింహ, పద్మారావు, తూటి శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుపై కాంగ్రెస్ సంబరాలు హాస్యాస్పదం: గద్దల రమేష్



**హుస్నాబాద్, జూలై 30( నినాదం):** గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు పటాకులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో గౌరవెల్లి ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.4 టీఎంసీల నుంచి 8.23 టీఎంసీలకు పెంచి, 95 శాతం పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశారని పేర్కొన్నారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కలిసి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఎన్‌జీటీలో కేసు వేయించడం వల్ల ప్రారంభం ఆలస్యమైందని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు వల్ల అడవి జంతువులకు ముప్పు వాటిల్లిందంటూ తప్పుడు అంశాలతో కేసు దాఖలు చేశారని విమర్శించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రాజెక్టుకు మార్గం సుగమం కావడంతో సంబరాలు చేసుకోవడం సమంజసం కాదని, ప్రాజెక్టు ఆలస్యానికి కారణమైన కాంగ్రెస్ నాయకులు ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని గద్దల రమేష్ వ్యాఖ్యానించారు.

## కొత్తకొండ ఆలయ హుండీ ఆదాయం రూ.6.58 లక్షలు



**భీమదేవరపల్లి జూలై 30 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా మొత్తం రూ. 6,58,502 ఆదాయం లభించింది. హుండీ లెక్కింపులో రూ. 6,04,032 నగదు నోట్ల రూపంలో, రూ. 54,470 నాణేల రూపంలో లభించాయి. అదనంగా 8 గ్రాముల మిశ్రమ బంగారం, 660 గ్రాముల మిశ్రమ వెండి, అలాగే 11 విదేశీ కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభించాయి. హుండీ ద్వారా వచ్చిన నగదును అనంతరం యూనియన్ బ్యాంక్‌లో జమ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ దేవదాయ శాఖ పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, భక్తులు, శ్రీ భద్రకాళి సేవా సమితి, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. దేవస్థానానికి భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామివారికి సమర్పిస్తున్న కానుకలు భక్తి విశ్వాసాలకు నిదర్శనమని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు తెలిపారు.


## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

ప్రతి రెండు వారాలకు హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి: ఈనపల్లి పవన్ సాయి



**అశ్వాపురం, జూలై 30(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లను వైద్యాధికారులు ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని కోరారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హాస్టళ్లలో పరిశుభ్రత, సురక్షితమైన తాగునీటి సౌకర్యం, ఆహార నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హాస్టళ్లలో నివసించే ప్రతి విద్యార్థికి సకాలంలో వైద్య సేవలు అందేలా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్న ఆయన, హాస్టళ్లలో క్రమం తప్పకుండా వైద్య తనిఖీలు నిర్వహించడం, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడాలని ప్రభుత్వం, జిల్లా వైద్య--ఆరోగ్య శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు.

## గల్లీ రోడ్డులోనే విద్యుత్ స్తంభం.. స్థానికుల ఆందోళన



**రేవల్లి, న్యూస్ జులై 30 (నినాదం) :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని నాలుగో వార్డులో గల్లీ రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభంస్థానికులకు ఇబ్బందికరంగా మారింది. రహదారి ఇరుకుగా ఉండటంతో ద్విచక్రవాహనాలు, అత్యవసర సేవల వాహనాలు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులుఎదురవుతున్నాయి. రాత్రి వేళల్లో స్తంభం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశంఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఇళ్ల నిర్మాణాలుపెర గడంతో ఈ రహదారిపై రాకపోకలు కూడా అధికమయ్యా యి. అయినప్పటికీ రహదారిమధ్యలోనే విద్యుత్ స్తంభం ఉండటంతో ప్రజలు ప్రతిరోజూ అప్రమత్తంగాప్రయాణించాల్సి వస్తోంది. ప్రమాదాలు జరగకముందే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభాన్ని రహదారికి అడ్డంకి కాకుండా సురక్షిత ప్రాంతానికి మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

శుక్రవారం । తెలంగాణ
31 జులై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## మూగ విద్యార్థులను ఆదరించిన సాయిబాబా ట్రస్ట్ చైర్మన్ ధనంజయ



**చింతపల్లి, జూలై 30 (నినాదం):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ్య మూగ విద్యార్థుల పాఠశాల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి పరిధిలోని జోగ్య తండా లో ఉన్న సోలిడార్ తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ బాల బాలికల మూగ చెవిటి పాఠశాల విద్యార్థులను గురువారం ఆ పాఠశాల నిర్వాహకులు సురేష్ గురువారం షిరిడి సాయి బాబా దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ విద్యార్థులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించడంతోపాటు విద్యార్థులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ చెవిటి విద్యార్థుల పాఠశాల సంక్షేమం కోసం ప్రతి ఏడాది ఆలయం ఆధ్వర్యంలో క్వింటాల్ బియ్యం ఇప్పించడం జరుగుతుందని ప్రకటించారు. మూగ విద్యార్థుల సంక్షేమం కోసం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, మూగ విద్యార్థులు పాఠశాల నిర్వాహకులు సురేష్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పట్టుదల.. వసతులకు నిరీక్షణ

### కోదాడ గ్రంథాలయంలో కష్టపడుతున్న నిరుద్యోగ యువత
### రహదారి, పార్కింగ్, విద్యుత్, టాయిలెట్ల కొరతతో అవస్థలు




**కోదాడ, జూలై 30 (నినాదం):** ఉద్యోగమే లక్ష్యంగా రోజంతా గ్రంథాలయంలో కష్టపడి చదువుతున్న నిరుద్యోగ యువతకు కోదాడ ప్రభుత్వ గ్రంథాలయంలో కనీస వసతుల లేమి ఇబ్బందిగా మారింది. పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదలతో పాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు వివిధ గ్రామాల నుంచి ఉదయం నుంచే గ్రంథాలయానికి చేరుకుని సాయంత్రం వరకు చదువుతున్నారు. దీంతో గ్రంథాలయం పోటీ పరీక్షల అభ్యర్థులతో కిటకిటలాడుతోంది. అయితే గ్రంథాలయానికి వెళ్లే ప్రధాన రహదారి మూసివేయడంతో విద్యార్థులు వినాయకుడి ఆలయం పక్కనున్న ఇరుకైన మార్గంలో వెళ్లాల్సి వస్తోంది. వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్డుపై పార్క్ చేస్తే దుకాణదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని అభ్యర్థులు చెబుతున్నారు. గ్రంథాలయంలో విద్యుత్ సమస్య, మరుగుదొడ్ల కొరత కూడా చదువుకు ఆటంకంగా మారుతున్నాయని వాపోతున్నారు. మహిళా అభ్యర్థులు కూడా అధిక సంఖ్యలో గ్రంథాలయంలోనే చదువుకుంటున్నప్పటికీ, సాయంత్రం తర్వాత భద్రతా కారణాల వల్ల అక్కడ ఉండలేకపోతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రంథాలయంలోనే గడిపే వారికి భోజన సౌకర్యం లేక కొందరు ఆకలితోనే చదువుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన తాజా పుస్తకాలతో పాటు తాగునీరు, విద్యుత్, పార్కింగ్, మరుగుదొడ్లు, భోజన సౌకర్యాలు కల్పించాలని, గ్రంథాలయానికి వెళ్లే ప్రధాన మార్గాన్ని అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను అభ్యర్థులు కోరుతున్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: పాశం భాస్కర్




**వలిగొండ, జూలై 30 (నినాదం):** బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్ కార్యక్రమంలో భాగంగా బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పుడే పార్టీ ప్రతిష్టంగా ఎదుగుతుందని అందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని ఆయన అన్నారు. శక్తి కేంద్రాల వారిగా సర్ ప్రక్రియను బిఎల్ఏ లు కలిసి మండల కేంద్రంతో పాటు మండలంలోని లోతుకుంటలో పరిశీలించారు. సర్ ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని కార్యకర్తలు బిఎల్ఏ ల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ నాయకులు రాచకొండ కృష్ణ, మైసొల్ల రామనర్సు, బంధారపు లింగస్వామి, కనతాల అశోక్ రెడ్డి, కందుల తానేష, మంద నర్సింహ, బందారపు రాములు, రావుల పద్మారెడ్డి, పాక పుల్లయ్య, బొడిగె ఆనంద్, బచ్చు శ్రీనివాస్, మందడి రంజిత్ రెడ్డి, లోడే లింగస్వామి, గంగదారి దయాకర్, ఎదురుగట్ల వెంకటేశం, శ్రీనివాస్, గోగు మహేష్, వార్డు సభ్యులు దంతూరి అరుణ్, వీరాచారి, బుంగమట్ల మహేష్, మైసొల్ల చిన్న మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## సంచార పశువైద్య సేవలు వినియోగించుకోండి



**చేవెళ్ళ జులై 30(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందుబాటులో ఉంచిన 1962 సంచార పశువైద్య సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా అధికారి (ఈఎంఈ) శ్రీహరి సూచించారు. గురువారం చేవెళ్లలోని 1962 సంచార పశువైద్యశాలను సందర్శించిన అధికారులు సేవల తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పశువులకు అనారోగ్యం, ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే సంచార పశువైద్య బృందం రైతు గడపకే చేరుకుని ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకుని పశుసంపదను సంరక్షించుకోవాలని అధికారులు కోరారు.

## మండల సమావేశాలకు
# దుమ్మా కొట్టే అధికారులకు మెమోలు జారీ చేయండి

- ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు
- అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**గోపాల్ పేట, జులై 30 (నినాదం) :** మండల సమావేశాలకు దుమ్మా కొట్టే అధికారులకు మెమోలు జారీ చేయాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హెచ్చరించారు. గురువారం గోపాల్ పేట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షత వహించి అన్ని శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, జవాబు దారీతనంతో కూడిన పాలన అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రజాసమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశానికి గైర్హాజరైన అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వెంటనే మెమోలు జారీ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. సర్వసభ్య సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కీలక వేదికలని, వాటిని నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, వ్యాక్సిన్ల కొరత లేకుండా చర్యలు తీసుకుందని చెప్పారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి 14--15 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు వ్యాక్సిన్లు వేయడంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న గోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్త భవనం నిర్మించేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ముందుకెళుతుందన్నారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించిన ఏజెన్సీలు బిల్లుల కోసం ఇబ్బందులు పడిన పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించిందని, ప్రస్తుతం బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో చేపట్టిన మన ఊరు, మన బడి పనులకు సుమారు రూ. 1,800 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడతల వారీగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మిషన భగీరథపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే తాగునీటి సరఫరాపై పూర్తి వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను కోరారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని, పశు పోషకులకు అందించే గడ్డి విత్తనాలు, ఇతర ప్రభుత్వ పథకాలపై ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. పగటి సమయంలో వీధిలైట్లు వెలిగించడం ప్రజాధనం వృథా అని అలాంటి గ్రామపంచాయతీలకు అవసరమైతే విద్యుత్ బిల్లుల చెల్లింపులను నిలిపివేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇకపై ప్రతి 45 రోజులకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. సమావేశానికి 15 రోజుల ముందే గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ అంశాల వివరాలను గ్రామ సర్పంచులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేష్, వైస్ చైర్మన్ సత్యశీలారెడ్డి, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘు, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మణికొండలో జలమండలి అధికారుల పర్యటన

### తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు: డీజీఎం వెంకటేష్
### బోనాల పండుగ సందర్భంగా తాగునీటి సరఫరా సమయం మరొక 30 నిమిషాలు పెంపు

**రాజేంద్రనగర్, జూలై 30 (నినాదం):** నార్సింగి సర్కిల్, మణికొండ డివిజన్ పరిధిలోని నెమలి నగర్, జేఎన్ యూ ఆర్ ఎం కాలనీ, 60 గజాల ప్రాంతాలలో గురువారం జలమండలి అధికారులు విస్తృతంగా పర్యటించారు. డీజీఎం వెంకటేష్, మేనేజర్ మజీద్‌లు స్థానికంగా ఉన్న తాగునీటి సమస్యలను నేరుగా పరిశీలించారు. గత నెలలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటించిన సమయంలో స్థానిక ప్రజలు తాగునీటి కష్టాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు జలమండలి అధికారులు ప్రత్యక్షంగా కాలనీలలో పర్యటించి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జేఎన్ యూ ఆర్ ఎం కాలనీలో అందరికీ ఒకే చోట నీటి కనెక్షన్ ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతి ప్లాట్‌కు వ్యక్తిగతంగా నీటి కనెక్షన్ మంజూరు చేయాలని స్థానికులు కోరారు.




60 గజాల ప్రాంతంలో ఉన్న నీటి పైప్‌లైన్ పరిమాణం చాలా చిన్నదిగా ఉండటంతో సరిపడా నీరు అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా 185, 207 రోడ్లలో నూతనంగా పైప్‌లైన్ వేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానికుల విజ్ఞప్తులపై డీజీఎం వెంకటేష్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయమై ఎమ్మెల్యేతో చర్చించి, ప్రభుత్వానికి నివేదిక పంపి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే కాలనీలో ప్రభుత్వ స్థల లభ్యతను బట్టి, కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి డిపార్ట్‌మెంట్ తరఫున తగిన కృషి చేస్తామని తెలిపారు. రానున్న బోనాల పండుగను పురస్కరించుకుని తాగునీటి సరఫరా సమయాన్ని రోజూ కంటే మరొక 30 నిమిషాలు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రావణ్ కుమార్, కాలనీ సంఘ అధ్యక్షులు డి. వంశీ, షరీఫ్, అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు అశోక్ దండిగాల, శ్రీను, రామాంజనేయులు, రఘు, మేకల అశోక్, నాగేష్ గౌడ్, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

### లేదంటే నా సొంతంగా ఉద్యమిస్తాం.
### బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్

**చేవెళ్ల, జూలై 30(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో గురువారం చేవెళ్లలోని వివేకానంద, శ్రీ చైతన్య కళాశాలలో “ఫీజులు బకాయి--బీజేపీ లడాయి” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఫీజులు చెల్లించలేక పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిల కారణంగా కళాశాలల ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతింటోందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే అన్ని బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే



రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ, బీజేవైఎం నిరంతరం పోరాటం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచెం శ్రీనివాస్ ఆంజనేయులు గౌడ్ జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ బీజేవైఎం నాయకులు ఇంద్రసేనారెడ్డి పురుషోత్తం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ బిజెపి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి జయశంకర్ గౌడ్ పత్తి సత్యనారాయణ సామ కృష్ణారెడ్డి గాజులగూడం శ్రీనివాస్ రెడీ శివ కుమార్ గౌడ్ ఎర్రవల్లి అశోక్ అల్లాడ అభిషేక్ రెడ్డి పాగా వెంకటేష్ వడ్డే గణేష్ పాల్గొన్నారు.

# లక్ష దీపోత్సవంలో పాల్గొన్న అశేష ప్రజానీకం..

### నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు



**కల్వకుర్తి జులై 30 (నినాదం):** కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహా యాగ 12వ రోజు మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుధ చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు శ్రీ లక్ష్మీ హోమములు ప్రత్యేక త దేవి సూక్త హోమములు శ్రీ లక్ష్మీనారాయణ సుదర్శన హోమములు ప్రతములు నిర్వహించడం జరిగింది. ఈ హోమము లో పాల్గొని శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. ప్రత్యేక పూజలు, హోమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీకృష్ణ కాలచక్ర యంత్ర లక్ష్య దీపోత్సవం నిర్వహించడం జరిగింది ఈ దీపోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, పాపి శెట్టి శ్రీనివాసులు, గోవిందు కృష్ణయ్య, మనోహర్, రామస్వామి, దారమోని గణేష్, సురేష్, ఆర్య వైశ్య సంఘం నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

**వలిగొండ, జూలై 30 (నినాదం):** రైతులు వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి జగన్నాథ్ రావు అన్నారు. గురువారం మండలంలోని పహిల్వాన్ పురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉన్నందున ఎల్-నినో వాతావరణ పరిణామాల వల్ల ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వరి పంటలు వేసి భవిష్యత్తులో నష్టపోవద్దని కందులు, పేసర్లు, నువ్వులు, ఉలవలు, మినుములు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపి అధిక లాభాలు పొందాలని, అలాగే సేంద్రియ పద్ధతుల్లో తక్కువ పెట్టుబడితో పంటలను సాగు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుణశ్రీ, సహకార సంఘం డైరెక్టర్ జహంగీర్, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి స్నేహ లత, రైతులు భాగ్యమ్మ, రమేష్, పుట్టరెడ్డి, పద్మా రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో బండారు కార్యక్రమం

### ఊర పండుగ ఏర్పాట్లకు శ్రీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం):** ఆగస్టు 2న ఊర పండుగను పురస్కరించుకొని సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం బండారు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ (ఇందూర్) సర్వసమాజ్ కమిటీ, శ్రీ విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు పసుపు, కుంకుమలు, పూలతో బండారు పోసి, కల్లు సాకాలు సమర్పించారు. అనంతరం సంప్రదాయం ప్రకారం దున్నపోతును ఊరిలోకి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ దేవతల విగ్రహాల తయారీతో పాటు ఊర పండుగ ఏర్పాట్లకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అనాదిగా వస్తున్న ఆచారాలు, పెద్దల నుంచి ఆనవాయితీగా కొనసాగుతున్న సంప్రదాయాలను పరిరక్షిస్తూ నిర్వహిస్తున్న ఈ ఊర పండుగలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ దేవతల ఆశీర్వాదం పొందాలని సర్వసమాజ్ కమిటీ కో-కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ పండుగ ద్వారా గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, చిన్నా పెద్దలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు కలగాలని, దుష్టశక్తులు గ్రామానికి దూరంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోరడి కిరణ్, ఉపాధ్యక్షులు, కార్పొరేటర్ మల్కాయి మహేందర్, మాజీ కార్పొరేటర్ రామాడ్గు బాలకిషన్, కార్యదర్శి ధామ ఇంద్రకరణ్, పెద్ద కాపులు మల్కాయి లక్ష్మీనారాయణ, గంట పెద్ద నర్సయ్య, స్వామి, లింబాద్రి స్వామి, కొరడి చిన్న నర్సయ్య, కోర్వ భూపాల్, పెద్దమనుషులు సుంకేటి ప్రవీణ్, మల్కాయి భోజన్న, జానకంపేట్ అశోక్, మల్కాయి సుదర్శన్, పసుల రాజుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు శాస్త్రీయ శిక్షణ..




**భీమదేవరపల్లి జూలై 30 (నినాదం):** హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో సహకార సంఘం లో పాడి పశువుల సంరక్షణ, పాల ఉత్పాదకత పెంపుపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సంఘ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వై. రాధాకృష్ణ, సహాయ సంచాలకులు డా. ఎన్. సత్యప్రసాద్ రెడ్డి, డా. రఘుబాబుతో పాటు పలువురు పశువైద్య నిపుణులు పాల్గొన్నారు. గడ్డి రకాలు, సమతుల్య దాణా, పాడి పశువుల శాస్త్రీయ నిర్వహణ, దూడల సంరక్షణ, పాల ఉత్పాదకత పెంపు, పునరుత్పత్తి సమస్యల నివారణ వంటి అంశాలపై రైతులకు నిపుణులు శిక్షణ అందించారు. ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పాల ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం గణనీయంగా వృద్ధి చెందుతుందని అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొని నిపుణులను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



## పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి



**గద్వాల బ్యూరో జూలై 30 (నినాదం ):** పంట కుంటల పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మండలంలోని బసల్ చెరువు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పంట కుంటలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పంట కుంటల నిర్మాణ నాణ్యత, నిర్వహణ, రైతులకు అందుతున్న ప్రయోజనాలను క్షుణ్ణంగా పరిశీలించి, పనులు నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం పుటాన్‌పల్లి సమీపంలోని గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, వసతి, భోజన సౌకర్యాలు, పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను మెరుగుపరచాలని, పాఠశాల నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సంక్షేమ సదుపాయాలు వారికి పూర్తి స్థాయిలో అందేలా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం । తెలంగాణ
31 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవనం



**జమ్మికుంట జూలై 30 (నినాదం)** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపడంతో పాటు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామ సర్పంచ్ రామంచ సంపత్ అన్నారు. గురువారం బాలవికాస ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో హనుమకొండ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్లు తేజస్విని, సంకీర్తన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా యుక్తవయసు బాలికలు పోషకాలు అధికంగా ఉండే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో బాలవికాస కోఆర్డినేటర్లు కే. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, గ్రామ కార్యదర్శి క్రాంతికుమార్, తాళ్లపల్లి శ్రీను, బాలవికాస విలేజ్ లీడర్ కవిత, లక్ష్మీ నరసింహ హాస్పిటల్ పీఆర్వోలు బిక్షపతి, సంపత్ రెడ్డి, రాజేష్, సిబ్బంది ప్రసన్న, భారతి, కృష్ణవేణితో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## పడకల్ గ్రామ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి..

### సమావేశంలో వివరించిన సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి




**కల్వకుర్తి జూలై 30 (నినాదం)** తలకొండపల్లి, మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి పడకల్ గ్రామంలోని పలు ప్రజా సమస్యలను గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అత్యవసరమైన పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. తలకొండపల్లి--రవిచెడ్ బీటీ రహదారి నిర్మాణం, పెద్దూర్ తండా నుంచి పడకల్ వరకు బీటీ రహదారి ఏర్పాటు, గ్రామంలోని పాత ఐరన్ విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం, లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామానికి వెటర్నరీ వైద్యులను నియమించడం, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో పడకల్ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో సులోచన,అన్ని గ్రామాల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన వనపర్తి టిడిపి నేతలు



**వనపర్తి ప్రతినిధి, జూలై 30 (నినాదం)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వనపర్తి టిడిపి నేతలు కలిశారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని ఆదోనిలో టిడిపి కార్యకర్తల సమావేశానికి గురువారం ఖిల్లాఘణపురం మాజీ ఉప సర్పంచ్ బండారి యాదగిరి, టిడిపి వనపర్తి అడ్ హక్ కమిటీసభ్యులు కొత్త గొల్ల శంకర్ లు హాజరయ్యారు. బండారి యాదగిరి తన ఎదపైఎన్టీఆర్, నారా లోకేష్, నారా చంద్రబాబు నాయుడు చిత్రాలను పచ్చబొట్టు వేయించుకున్నందుకు నారా లోకేష్ అభినందించారు. ఇంతటి అభిమానం గల కార్యకర్తఉన్నందుకు ఎంతో గర్విస్తున్నానని నారా లోకేష్ అన్నారు. పార్టీ ఇచ్చేపిలుపుకు స్పందించి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,భవిష్యత్తులో పార్టీకి గుర్తింపు మీకు భవిష్యత్తు ఉంటుందని ఆయన భరోసాకల్పించారు. పార్టీలో ప్రతి ఒక్కరు బేధాభిప్రాయాలు లేకుండా కలుపుకొనిబాధ్యతగా పనిచేయాలని నారా లోకేష్ సూచించినట్లు వారు తెలిపారు

## మాజీ సర్పంచ్ మాతృమూర్తికి మాజీ మంత్రి నివాళి



**వనపర్తి ప్రతినిధి, జూలై 30 (నినాదం)** వనపర్తి మండలం నాగమ్మ తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్ మాతృమూర్తి ముడావత్ ఘాంసి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లిభౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘాంసిపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మాజీ మంత్రివెంట వాకిటి శ్రీధర్, జాత్రు నాయక్, శేఖర్ నాయక్, శంకర్ నాయక్, చిట్యాలరాము, గ్రామ సర్పంచ్ రాజి బాయ్, గోవిందు నాయక్, ఉప సర్పంచ్ హనుమంతు నాయక్, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, జులై 30( నినాదం):** మండలంలోని తాటిపల్లి గ్రామంలో రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన గంగాధర గంగవ్వ అనే వృద్ధురాలి ఇల్లు కూలిపోవడంతో గురువారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెట్ పెల్లి లత, ఉపసర్పంచ్ లక్ష్మణ చారి, పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మిట్టి శ్రీనివాస్ ,దారం ఆది రెడ్డి, దొంగ ఆనంద ,నేరెళ్ల సతీష్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి..

## ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించిన సర్పంచ్ రేఖ సుదర్శన్

**భిక్కనూర్, జూలై 30 (నినాదం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భిక్కనూర్ గ్రామ సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ గురువారం గ్రామంలోని ప్రమాదకర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని కాలువలు, కుంటలు, చెరువు కట్టలు, దెబ్బతిన్న రహదారులను సందర్శించి పరిస్థితిని పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సూచించారు. ముఖ్యంగా పాత, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, పరిస్థితి విషమిస్తే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో విద్యుత్ తీగలు, నీటితో నిండిన కాలువలు, చెరువుల సమీప ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది లేదా సంబంధిత




అధికారులకు సమాచారం అందించాలని, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే ప్రధాన లక్ష్యంగా గ్రామపంచాయతీ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని రేఖ సుదర్శన్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి ప్రమాదాలు



జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఉపసర్పంచ్‌దుంపల మోహన్ రెడ్డి, ఈఓ మహేష్‌గౌడ్, వార్డు సభ్యులు సురేష్ గౌడ్, గజ్జె వేణు, సిద్ధారెడ్డి, కరణ్ పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది అబ్దుల్ రజాక్‌కు ఘన నివాళులు



**కొత్తగూడెం, జూలై 30(నినాదం)** ప్రముఖ సీనియర్ న్యాయవాది, అంబేద్కర్‌వాది స్వర్గీయ ఎం.ఏ. అబ్దుల్ రజాక్ (65) అకాల మరణంపై న్యాయవాదుల సంఘం, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశాయి. మాజీ న్యాయాధిపతి మెండు రాజమల్లు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రజాక్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. త్వరలో సంయుక్త ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, సంఘ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభ్యున్నతికి గ్రామ సమాఖ్య భవనాలు వేదిక కావాలి.



**పాలేరు జులై 30( నినాదం):** గ్రామ సమాఖ్య భవనాలు మహిళల అభ్యున్నతి కి వేదికలు కావాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం లో నూతనంగా నిర్మించనున్న గ్రామ సమాఖ్య భవనం కు గురువారం శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధి కి రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పాలకవర్గం, గ్రామ పెద్దల సహాకారంతో గ్రామ పంచాయతీలో దశల వారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో నిర్మించే గ్రామ సమాఖ్య భవనాలు వారి ఆర్థికాభివృద్ధి పెంచేందుకు దోహదపడాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆంటోని, పంచాయతీ వార్డు సభ్యులు విజయబాబు,రమాదేవి, కీర్తన, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 29 నుండి సుందరకాండ పారాయణం

**అల్వాల్, జూలై 30( నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని సిటిజన్ కాలనీలోని శ్రీ స్వయంభు ఆంజనేయస్వామి ఆలయంలో జూలై 29 నుండి ఆగస్టు వరకు సుందరకాండ పారాయణం నిర్వహించడం జరుగుతుందని ఆలయఅర్చకులు అన్నారు. ఉద్దేశం ప్రతి హిందువు సుందర కాండ పారాయణం చేయాలి హనుమంతుని వైభవం తెలుసుకొని జీవితం ధన్యం మరియు హిందువుల సంస్కృతి కాపాడాలి సమస్త లోకా సుఖినోభవంతు అని అన్నారు.



## సమస్య పరిష్కారానికి కౌన్సిలర్ ఖాజా అజీమ్ చొరవ...

### - కుంగిన కల్వర్ట్‌ను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
### - త్వరిత చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి



**మెట్‌పల్లి, జూలై 30: ( నినాదం):** నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు మెట్‌పల్లి పట్టణంలోని 21వ వార్డు సీఎంఎస్ గోదాం ఎదురుగా ఉన్న కల్వర్ట్ కుంగిపోవడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. విషయం తెలుసుకున్న వెంటనే 21వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీమ్ స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. కౌన్సిలర్ ఖాజా అజీమ్ ముందుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి పరిస్థితిని వివరించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అదే రాత్రి కల్వర్ట్ వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. గురువారం జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో కుంగిన కల్వర్ట్ సమస్యను కౌన్సిలర్ ఖాజా అజీమ్ ప్రధానంగా ప్రస్తావించారు. వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు. అలాగే 21వ వార్డులోని ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం కౌన్సిలర్ ఖాజా అజీమ్ చొరవతో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, పలువురు కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులను నేరుగా సంఘటనా స్థలానికి తీసుకెళ్లారు. అక్కడ కల్వర్ట్ దెబ్బతిన్న తీరును చూపించి సమస్య తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా కల్వర్ట్ మరింత కుంగిపోకుండా తక్షణ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు శాశ్వత మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలని కౌన్సిలర్ ఖాజా అజీమ్ అధికారులను కోరారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## బోనాల పండుగకు బద్ధం ఇంద్రకరణ్ రెడ్డికి ఆహ్వానం



**భిక్కనూర్, జూలై 30 (నినాదం):** దోమకొండలోని శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆగస్టు 2న నిర్వహించనున్న బోనాల పండుగకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్ధం ఇంద్రకరణ్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో బద్ధం ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. బోనాల పండుగకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు చంద్రయ్య, అనంతరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ తాటిపల్లి శ్రీకాంత్, ఆలయ డైరెక్టర్ రాజేశ్వరి, నిమ్మ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియా ను వేగవంతం చేయాలి



**తల్లాడ, జూలై 30(నినాదం ):** తల్లాడ పట్టణం లో ప్రభుత్వ పాఠశాలలో బి ఎల్ ఏ లు బి ఎల్ ఓ లతో సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై విస్తృతంగా చర్చించారు. ఓటర్ల వెరిఫికేషన్, కొత్త ఓటర్ల నమోదు జాబితాలలో తప్పుల సవరణ, ఏ ఎస్ డి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ లు షేక్ జమాల్, తమ్మిశెట్టి శ్రీను, చాల్లా. నాగులు, రఘు, బిఎల్వోలు సత్యవతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌కే డిగ్రీ కళాశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం





కామారెడ్డిప్రతినిధి, జూలై 30(నినాదం)కామారెడ్డి పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ప్రేమ పేరుతో మోసాలు, పోక్సో చట్టం, మైనర్ డ్రైవింగ్, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలు, మైనర్లపై నేరాలు, మానవ అక్రమ రవాణా నివారణ వంటి అంశాలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112, సైబర్ మోసాలకు 1930, మాదకద్రవ్యాల సమాచారంకోసం 1908, షీటీమ్స్ 8712686094ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. జయపాల్ రెడ్డి, భరోసా, మహిళా సాధికారిత కేంద్రం ప్రతినిధులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జలసిరి పనులతో భూగర్భ జలాల పెంపు

### సర్పంచ్ చేతుల మీదుగా చెట్ల మొక్కలు పంపిణీ

**వెల్దుర్తి మాసాయిపేట, జూలై 30(నినాదం):** మాసాయిపేట మండలం పరిధిలోని, స్టేషన్ మాసాయిపేట గ్రామ పంచాయతీలో బుధవారం నాడు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జలసిరి వి బి జి ఆర్ ఏ ఎం జి పథకంలో భాగంగా భూగర్భ జలమట్టాలను పెంచే లక్ష్యంతో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి పనుల ప్రాముఖ్యతను కార్యదర్శి వివరించారు. ఈ గ్రామసభల్లో ఎంపీఓ హాజరై భూగర్భజలాల



పునరుద్ధరణకు చేపట్టాల్సిన ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్లు, బోర్వెల్ రీఛార్జ్, కమ్యూనిటీ సోక్ పీట్లు, మ్యాజిక్ డ్రైన్ ఉపాధి పనులలో జాబ్ కార్డు గ్రామస్తులకు వంటి వివిధ రకాల పనుల గురించి ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రజలు ఉపాధి హామీ పథకంలో పనుల నిమిత్తం జాబ్ కార్డు అందరూ తీసుకోవాలని అన్నారు అనంతరం



గ్రామంలో ఒక రైతు పొలంలో ఫామ్ పౌండ్ నిర్మాణానికి తీర్మానం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఇంటింటికి చెట్టు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేషన్ మాసాయిపేట్ గ్రామా సర్పంచ్ శ్రీనివాస్ , ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు కార్యదర్శి సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## గౌర గళ్ళ రాములు మాదిగ ఘనంగా జన్మదిన వేడుకలు



**వెల్దుర్తి, జూలై 30 (నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలో ని, శ్రీనివాస్ నగర్ కాలనీ లో మాదిగ కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో బిజెపి నాయకుడు గౌరవ రాములు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినట్లు కుల సంఘం నాయకులు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు అని అన్నారు అదేవిధంగా బిజెపి నాయకుడు గౌర గళ్ళ రాములు కేక్ కట్ చేసి కుల సంఘం నాయకులతో స్వీట్లు కేకులతో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు అనంతరం గతంలో చేసిన సేవలు గుర్తుచేసుకొని సంఘములో గౌరవ మర్యాదలు కాపాడుకొని అదేవిధంగా బిజెపి పార్టీలో అత్యున్నత స్థానం సంపాదించుకున్నాడు అని బిజెపి పార్టీ నాయకులు గతంలో మెదక్ జిల్లా ఎంపీ రఘునందరావు శాలువాతో సన్మానం చేశారని కొనియాడరు. కుల సంఘం నాయకులకు, అదే గౌరవ మర్యాదలు బిజెపి పార్టీ తరఫున సేవలు అందించాలని లేనివారికి సహకరించాలని ఇంకా ఉన్నత సౌకర్యాలు దళితులకు కల్పించడానికి అందుబాటులో ఉండాలని ముందు ముందు బిజెపి పార్టీలో ఎదగాలని దళిత సంఘం నాయకులు ఆశీర్వదిస్తూ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నిజామాబాద్ ఇంచార్జ్ మాసాయి పేట యాదగిరి మాదిగ , టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుడి కృష్ణ మాదిగ, కాంగ్రెస్ నాయకులు ముక్క దశరథ మాదిగ, బీసీ ఉప కులాల సంఘం నాయకుడు సోమేష్ , సీనియర్ జర్నలిస్ట్ దళిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, మాదిగ కుల సంఘం నాయకులు ముక్క యాదగిరి మాదిగ, బి ఆర్ఎస్ దళిత నాయకుడు డప్పు మహేష్ మాదిగ, ఆశిష్ మాదిగ, తోపాటు తదితరు లు జన్మదిన వేడుకలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి






**నూతనకల్,జూలై 30 (నినాదం):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఉప్పు నాగయ్య,సామ ఇంద్రారెడ్డి అన్నారు. అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షురాలుగా కల్పన,మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ ఈ ఎన్నికైన సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన సభ్యులను జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జితేందర్ రెడ్డి,నరేష్ పిఆర్టియు జిల్లా నాయకులు అభినందించారు.

## చదువులో ముందుకు సాగాలి..

### విద్యార్థులకు నోట్‌బుక్స్, సీఎం కిట్లు అందజేత



**భిక్కనూర్, జూలై 30 (నినాదం)** భిక్కనూర్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతిగృహంలో గురువారం విద్యార్థులకు సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ నోట్‌బుక్స్, సీఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోగలడని అన్నారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యుడు కరణ్, వసతిగృహ సంక్షేమ అధికారి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో నరకయాతన..

### వర్షకొండ ప్రజల సమస్యలు ఎప్పుడో పరిష్కారం?

### హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి బీఎస్పీ డిమాండ్





**మల్లాపూర్, జూలై 30 (నినాదం) :** వర్షాకాలం వచ్చిందంటే చాలు... వర్ష కొండ ప్రజలకు కష్టాలు మొదలవుతున్నాయి. చిన్నపాటి వర్షానికే ఇబ్రహీంపట్నం--వర్షకొండ, డబ్బా--వర్షకొండ రహదారులపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. వర్ష కొండ ప్రధాన రహదారి, డబ్బా--వర్షకొండ రహదారిలో ఉన్న లో లెవల్ బ్రిడ్జిల కారణంగా గత 15 ఏళ్లుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ బబ్బిలి అక్షయ్ అన్నారు. ప్రతి వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే రాకపోకలు నిలిచిపోతుండటంతో గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారని. రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామాల ప్రధాన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం పదవులను అనుభవించడమే లక్ష్యంగా పెట్టుకోవడం సరికాదని అన్నారు. ఇబ్రహీంపట్నం--వర్షకొండ, డబ్బా--వర్షకొండ మార్గాల్లో ని అన్ని లో లెవల్ బ్రిడ్జిలను వెంటనే హై లెవల్ బ్రిడ్జిలుగా మార్చాలని, రహదారిలోని గుంతలను శాశ్వతంగా పూడ్చి నాణ్యమైన రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతే మా ప్రాధాన్యం.. సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని బీఎస్పీ నాయకులు అన్నారు.

శుక్రవారం । తెలంగాణ
31 జూలై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు నీటి విడుదలకు షెడ్యూలు ప్రకటించాలి సిపిఐ డిమాండ్



**వైరా జూలై 30( నినాదం):** వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదలకు సంబంధించి అధికారులు ఒక స్పష్టమైన షెడ్యూలు ప్రకటించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రాబాబు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ వైరా మండల సమితి ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో అడపా దడపా వచ్చిన వర్షాలకు ఇప్పటికే నార్లు పోసుకొని నాట్లువేయుటకు రైతులు సిద్ధమయ్యారని తెలిపారు. ఎల్ ని నో ప్రభావం సంవత్సరం అంతా ఉంటుందని అధికారులు మంత్రులు వివిధ రూపాల్లో ప్రకటనలు ద్వారా తెలిపారని పేర్కొన్నారు. గోదావరి నీళ్లతో వైరా చెరువు నిండటంతో వరిసాగు చేసే విషయంలో అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. రైతులకు అధికారులు సాగు నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, రైతు సంఘం మండల నాయకులు కొండా రామకృష్ణ, సిపిఐ నాయకులు మూటా కొండ, గారపాటి అశోక్, తగరం గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్ అలీని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



ఆమనగల్లు, జూలై 30(నినాదం): తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా నూతనంగా నియమితులైన ఆసిఫ్ అలీని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## సబ్సిడీ స్పింక్లర్లకు దరఖాస్తు చేసుకోండి



**ఆమనగల్లు, జూలై 30(నినాదం):** సబ్సిడీ స్పింక్లర్ల కోసం రైతులు రేపటిలోగా దరఖాస్తుచేసుకోవాలని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్కమిటీ చైర్పర్సన్ గీతా నరసింహా కోరారు. మార్కెట్పరిధిలోని నాలుగు మండలాలకు మొత్తం 400స్పింక్లర్లు మంజూరైనట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులురూ. 8,700ల డీడీతో పాటు అవసరమైన పత్రాలనుసమర్పించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలిలి



**చేవెళ్ళ జులై 30( నినాదం):** చేవెళ్లలో బుధవారం ప్రవాస్ యోజనలో భాగంగా పలు బూత్లను సందర్శించిన బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐఆర్ ప్రక్రియను బూత్ స్థాయిలో సమర్థంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బీఎల్ఏ నివాసంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేసి అక్కడే బస చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అత్తెల్లి విఠల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చాతర్ల కుటుంబ శుభకార్యానికి హాజరైన సీపీఐ నేత కమటం వెంకటేశ్వరరావు



**అశ్వాపురం, జూలై 30(నినాదం):** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన చాతర్ల శేఖర్--నాగమణి దంపతుల మనవరాలు, దొబ్బల అభిషేక్--కళ్యాణి దంపతుల కుమార్తె దొబ్బల అక్షర అన్నప్రాసన వేడుక గురువారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు చిన్నారి అక్షరకు అన్నప్రాసన నిర్వహించి ఆశీర్వదించారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఎదుగుతూ ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు గుజ్జుల నరసింహారావు, రామగిరి సారయ్య, బొల్కొండ అంతయ్య తదితరులు పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిలుకూరు పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన ఎస్పి నరసింహం





**చిలుకూరు,జూలై 30(నినాదం ):** వార్షిక తనిఖీలలో భాగంగా చిలుకూరు పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ నరసింహ తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్పీ కి గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ అవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. సిబ్బంది యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని అన్నారు. నిలిచిన నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల సూచనల మేరకు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, నేరాల వివరాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో సిసి టీవీ కెమెరాల పనితీరును పరిశీలించి వాటిని అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, స్థానిక ఎస్ఐ మోహన్ బాబు, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి.:సర్పంచ్ అశోక్.





**చేవెళ్ల జూలై 30 (నినాదం):** ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సర్పంచ్ అశోక్ అన్నారు. గురువారం చేవెళ్ళ మండల పరిధిలోని నాంచేరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో జలసిరి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఇంకుడు గుంతలు, ఫార్మ్ ఫాండ్స్ బోర్వెల్, ఊట కుంట ల నిర్మాణం గురించి రైతులకు మరియు మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు నిర్మాణం వలన వృధాగా పోయే నీటిని అరికట్టి వాటర్ స్టోరేజ్ చేయడంవలన గ్రౌండ్ వాటర్ పెరుగుతాయిఅని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రెటరీ సునీత రెడ్డి అగ్రికల్చర్ఈవో గాయత్రి మేడం స్పెషల్ ఆఫీసర్ శంకర్ లాల్ ఈవో రాజశేఖర్ , ఉపసర్పంచ్ పూర్ణచందర్ వార్డు సభ్యులు, సీసీ మనయ్య కారోబార్ జంగయ్య మహిళా సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు

## నెల్లిపాక బంజర పాఠశాల ఆటో నిర్వహణకు రూ.20 వేల విరాళం

### గుమ్మెళ్ల జగదీశ్ సేవాభావాన్ని అభినందించిన గ్రామస్తులు



**అశ్వాపురం, జూలై 30(నినాదం):** విద్యార్థుల రవాణా సౌకర్యం నిరంతరాయంగా కొనసాగేందుకు అశ్వాపురం మండలం,నెల్లిపాక బంజర గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరో దాత ముందుకు వచ్చారు. పాఠశాల కోసం గ్రామానికి చెందిన కొంతమంది దాతల సహకారంతో కొనుగోలు చేసిన ఆటోకు డీజిల్, నిర్వహణ (మెయింటెనెన్స్) ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన దాత గుమ్మెళ్ల రామచంద్రరావు కుమారుడు గుమ్మెళ్ల జగదీశ్ రూ. 20,000 నగదు విరాళంగా అందజేశారు. పాఠశాల ఆటో కొనుగోలు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆటో డీజిల్ వ్యయం, నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్రు రామకృష్ణ స్వయంగా నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న గుమ్మెళ్ల జగదీశ్ స్పందించి ఈ ఆర్థిక సహాయం అందించారు. జగదీశ్ తరపున గ్రామ పంచాయతీ సర్పంచ్ రామకృష్ణ ఈ విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజల తరపున గుమ్మెళ్ల జగదీశ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యాభివృద్ధికి ఆయన అందించిన సహకారం ఇతరులకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు కొనియాడారు.

## ప్లాస్టిక్ కప్పుల్లో టీ త్రాగుతున్నారా..... జరా జాగ్రత్త

### హోటల్లో పేపర్ టీ కప్పుల్లో టీ తాగి మీ జీవితం ప్రాణం మీదకు తెచ్చుకోన్నట్లే...?



**తల్లాడ, జూలై 30(నినాదం ):**

సాధారణంగా అన్ని గ్రామాల్లో మండల కేంద్రాల్లో అక్కడ అక్కడ టీ స్టాల్స్ రోడ్ల పై ఉండటం సహజమే ప్రతి రోజు ఒక నాలుగురు కలవడం సరదాగా టీ స్టాల్స్ లో కూర్చొని కొద్ది సేపు మాట్లాడుకొని టీ త్రాగడం అలవాటు మరియు ఫ్యాష్యన్ ఐనది ఐతే టీ త్రాగడం మనస్సుకి ప్రశాంతత అనిపించిన పాస్టిక్ పేపర్ కప్పు లో మాత్రం టీ త్రాగితే అనారోగ్యం కొని తెచ్చుకున్నట్లే అంటున్నారు నిపుణులు.

ప్రస్తుతం ఏ హోటల్ లో చూసిన ప్లాస్టిక్ కప్పులే దర్శనం ఇస్తూ ఉంటాయి. వీటిలో వేడి వేడి టీ కాపీ త్రాగడం వల్ల చాలా మందికి ఇష్టం రోజుకి రెండు కప్పులు కంటే ఎక్కువ త్రాగడం మంచిది కాదని వైద్యులు అంటున్నారు. పలు ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో పని చేసే వారు రోజు పేపర్ గ్లాస్ లలో టీ కాఫీలు త్రాగడం వల్ల అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అని వైద్యులు చెబుతున్నారు. ప్లాస్టిక్ పేపర్ టీ గ్లాస్ లో వేడి వేడి టీ పోయడం వల్ల అది ప్రజలు త్రాగడం వాళ్ళ పూర్తిగా అనారోగ్యం పాలు కావడం జరుగుతుంది. వేడి టీ పోయగానే ప్లాస్టిక్ కరిగి అందులోనే ప్రమాదకర రసాయనలు మరియు వేలాది మైక్రో ప్లాస్టిక్ టీ లో కలిసిపోతాయి. ప్లాస్టిక్ కప్పులలో టీ కాఫీలు త్రాగడం వల్ల అనేక రకాల సైడ్ ఏఫెక్ట్ లు మనకు తెలియకుండానే వచ్చే అవకాశాలు ఉన్నాయి అని నిపుణులు చెబుతున్నారు. హార్మోన్ల సమస్యలు ఏర్పాడుతాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అసలు మంచిది కాదు. ఎందుకంటే అందులో ఉండే మెట్రో సోమిన్ బిస్మి నాల్స్ కెమికల్స్ గర్భిణీ ఆరోగ్యం తో పాటు పుట్టబోయే బిడ్డ మీద ప్రభావం చూపుతాయి. ప్లాస్టిక్ పేపర్ గ్లాస్ లలో వేడి వేడి టీ లు త్రాగడం వల్ల మనకు తెలియకుండానే అనేక ప్లాస్టిక్ కణాలు మన శరీరం లోకి పోతున్నాయి. దీని కారణంగా రెండు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ కరిగిన విషపదర్థాలు కడుపులోకి వెళ్లి జిర్ణ వ్యవస్థ మీద కుడా ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. దీని వలన కడుపులో నెప్పి ఆసిడిటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వేడి టీ ప్లాస్టిక్ కప్పు లో పోసినప్పుడు మన కంటికి కనపడని మై క్రోప్ ప్లాస్టిక్ కణాలు పానీయం లో కలిసి పోతాయి. ఇవి రక్తం ద్వారా శరీరం లో ప్రధాన అవయవాలకు చేరి ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. ఈ విష రసయనాల ప్రభావం నేరుగా కాలేయం, ముత్రాపిండాలు మరియు నరాల వ్యవస్థపై పడుతుంది. ప్లాస్టిక్ లోని విష వాయువులు కణాలు శరీరం లో చేరడం వల్ల రోగ నిరోధక శక్తీ తగ్గుతుంది. ఒక్కసారి త్రాగి పడేసే సారికి ప్లాస్టిక్ గ్లాసుల వాడకం పెరిగింది. కానీ ఈ కప్పుల వాడకం లోనే మనకు తెలియని విషం ఉంది. ఈ కప్పుల్లో రోజు సూక్ష్మజీవులు తిష్ట వేసి ఉంటాయని నోటి లాల జలాల ద్వారా లోపలికి వెళ్లి పోతాయని అంటున్నారు. ప్లాసిక్ కప్పుల్లో లోపల ఒక లైనింగ్ ఉంటుంది. ఈ లైనింగ్ కారణం వల్ల కప్ వాటర్ ప్రూఫ్ లా పని చేస్తుంది. దింట్లో నే రాసాయనాలు పర్యావరణం తో పాటు మనిషి ఆరోగ్యాన్ని సైతం పలు విధాలా హాని చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.




### ఆధ్యాత్మిక చింతనతోనే

## మానసిక ప్రశాంతత

### గుడికల్లు పీఠాధిపతి గాజి హుస్సేన్ పీరా స్వామి




**గద్వాల ప్రతినిధి జూలై 30 (నినాదం)** గురుపౌర్ణమి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో శ్రీ అల్లీపీరా స్వాముల వారి భజన మందిరంలో ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గుడికల్లు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సద్గురు గాజి హుస్సేన్ పీరా స్వామి ముఖ్య అతిథిగా హాజరై భక్తులను ఆశీర్వదించారు. స్వాములవారి రాకతో భజన మందిరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని స్వామి పేర్కొన్నారు. ఒత్తిడిని జయిం చడానికి ఆధ్యాత్మిక మార్గం ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రతి మానవుడు సన్మార్గంలో నడుస్తూ నైతిక విలువలను పెంపొందిం చుకోవాలని సూచించారు. సర్వమతాలకు ఆధారం ఆ పరమాత్ము డేనని తెలిపారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించాలని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్క రూ సోదరభావంతో జీవించాలని పిలుపుని చ్చారు. సంవృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుడికల్లు పీఠాధిపతి హమ్మిద్ హుసేన్ స్వామి, భక్తజనులు పాల్గొన్నారు.

## తెలంగాణ లోజానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి

### వలస సుభాష్ చంద్రబోస్



**భీమదేవరపల్లి జూలై 30 (నినాదం):** తెలంగాణ జానపద అకాడమీ, జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 4న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జానపద సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడి 13 ఏళ్లు గడిచినా జానపద కళల అభివృద్ధికి ప్రత్యేక అకాడమీ, విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం బాధాకరమన్నారు. జానపద కళల పరిరక్షణ, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు, జానపద కళాకారులు, కవులు, కళాభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆగస్టు 9న పరకాలలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## జలసిరి ని ప్రారంభించిన ఎంపిడిఓ



**చిలుకూరు,జూలై 30(నినాదం ):** చిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామంలో జలసిరి కార్యక్రమాన్ని ఎంపిడిఓ ముక్కపాటి నరసింహారావు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని పొదుపు చేయడం, భూగర్భ జలమట్టాలను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రతి ఇంటికీ ఒక ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ ఒక పంట కుంట (ఫార్మ్ పాండ్), ప్రతి ఊరికీ ఒక ఊట కుంట అనే నినాదంతో ఈ పథకం ముందుకు సాగుతోందన్నారు. భవనాలపై పడే వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించాలని, ఎల్నినో లేదా కరువు పరిస్థితులను అధిగమించడానికి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మలచడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామస్థులు కలిసి కట్టుగా పని చేస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేనిగూడెం గ్రామపంచాయతిలో గురువారం జలసిరి కార్యక్రమంలో భాగంగా పొలంలో నీటికుంట (ఫారం పాండ్)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదే. లింగయ్య, కార్యదర్శి , ఈసి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై కలెక్టరేట్లో ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**నిర్మల్ ప్రతినిధి, జూలై 30 ( నినాదం):** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ప్రజలకు భారీ వర్షాలు, వరదల కారణంగా ఏవైనా ఇబ్బందులు కలిగినట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 9100577132 ను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. 24 గంటల పాటూ కంట్రోల్ రూమ్ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చే కాల్స్ స్వీకరిస్తారని వివరించారు. వర్షాలు, వరదల వల్ల ప్రజలు ఎవరికైనా ఇబ్బందులు కలిగినట్లయితే పై కంట్రోల్ రూమ్ నంబరునకు సంప్రదించి సహాయం పొందవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## స్నేహం మూగబోయిన వేళ

చిన్నారులమై ఉన్నప్పుడు సాగిన అల్లరి...
చాడీలతో తగవులాడుకున్న సందర్భాలు...
దాగుడుమూతలలో దొర్లిన నవ్వులు...
చదువులతో కుస్తీ పడిన రోజులు...
ఒకే భోజనపెట్టెలో ఒకరికొకరం తినిపించుకున్న క్షణాలు...
చిన్న చిన్న కలలతో కలిసి నడిచిన బాల్యం...
కాలం కదిలింది...
వయస్సు పెరిగింది...
బాధ్యతలు భుజాలపై చేరాయి...
మన మధ్య దూరాలు కూడా నిశ్శబ్దంగా పెరిగిపోయాయి...
మాటలే కరువయ్యాయి...
పలకరింపే బరువైంది...
చూపులే గగనమయ్యాయి...
గుర్తులే గుండెల్లో నాటుకపోయాయి....
ఒకప్పుడు ప్రతిరోజూ కలిసిన మనం...
చివరికి ఒక్కసారి మాత్రమే కలిశాం...
కానీ
నీవు నన్ను చూడలేదు... నిన్ను చూసాను మిత్రమా...
అది కూడా...
నీ చితిమీద ఉంచిన క్షణమే....పూలు చల్లే క్షణంలో...
మిత్రమా...
ఇంత మౌనంగా వెళ్లిపోతావని
ఏ క్షణమూ ఊహించలేదు.
నీ నవ్వు జ్ఞాపకమై మిగిలింది...
నీ మాట ప్రతిధ్వనిగా వినిపిస్తోంది...
నీ స్నేహం నా జీవితంలో
ఎప్పటికీ చెరిగిపోని అధ్యాయంగా నిలిచిపోయింది.
నీవు వెళ్లిపోయినా...
నీతో గడిపిన ప్రతి జ్ఞాపకం
నా గుండె చప్పుడిలో
ఎప్పటికీ సజీవంగానే ఉంటుంది.
స్నేహం ఎప్పుడూ చనిపోదు...
స్నేహితుడు మాత్రమే కాలంలో కలిసిపోతాడు.



**వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ & ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్.**
**9393613555,**
**9493613555.**